


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
జిల్లాల అనుబంధం




సంపుటి - 04 సంచిక - 244 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 2 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-

## నమ్మిన సిద్ధాంతం కోసం
# కట్టుబడ్డ గాంధీ

- ఆహార్యంతో పాటు..అనుసరణలో ప్రత్యేకత
- గాంధీ రాకతో మారిన ఉద్యమ స్వరూపం



న్యూఢిల్లీ,అక్టోబర్1(ఆర్ఎన్ఎ):
గాంధీ చూపిన అహింసా మార్గంపై ప్రపంచ దేశాల్లో అనేక పరిశోధనలు సాగుతున్నాయి. ఆయన మార్గంలో పయనించేందుకు అనేకమంది ప్రయత్నిస్తున్నారు. అహింసా
యుతంగగా ఆయన చేసిన పోరాటం నేటికీ అనుసరణీయంగా మారింది. గాంధీ వచ్చిన తరవాతనే స్వతంత్ర ఉద్యమం 1920ల తర్వాతనే బలంగా ప్రారంభం అయింది. చాలా ప్రభావవంతంగా గాంధీజీ దూసుకొచ్చారు. ఏయే అంశాలను తీసుకుంటే ప్రజలు కదులుతారు. ప్రజలను ఎట్లా ఉద్యమంలోకి రప్పించాలి. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అభిమానించే గోఖలే స్థానాన్ని భర్తీ చేయాలనుకున్నారు. కొల్లాయి కట్టిన గాంధీని చూస్తే ఇవాళ నిర్లిప్తంగా అనిపించవచ్చును కానీ, అది ఆయన తన రాజకీయ లక్ష్యసాధనకు ఎంచుకుని ధరించిన ఆహార్యం. ఆయన తనను తాను ప్రజల ముందు నిలబెట్టుకోవడానికి తనకంటూ ప్రత్యేకతను సాధించారు. బలహీనుడిలాగా, బాధితుడిలాగా, ఒక గ్రామీణ భారతీయుడి రూపురేఖలకు దగ్గరగా ఉండాలనుకున్నాడు. ఇలా చెప్పిన సిద్ధాంతాలను ఆచరిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు తీసుకుని పోవడం ద్వారా బలమైన బ్రిటిషర్ల నుంచి దేశ దాస్య శృంఖలాలను తెంచగలిగారు. ఆయన ఏదైతే చెప్పారో..దానినే అనుసరించారు. తిలక్, చంపారన్, రౌలట్ చట్టం, సహాయనిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమం ఈ వరుస సందర్భాలతో తనను తాను

2లో

# రుణమాఫీపై అబద్ధాల ప్రచారం

- విపక్షాల తీరుపై మండిపడ్డ తుమ్మల




హైదరాబాద్ అక్షర విజేత,
రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు రుణమాఫీ చేశామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మూడు విడతల్లో రూ.18వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని చెప్పారు. అయితే నిజాలను పక్కన పె÷-టి అదేపనిగా కొందరు విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. గత ప్రభుత్వం ఉంచిన రైతుబంధు బకాయిలు రూ.7,656కోట్లు కూడా వేశామన్నారు. విపక్షాల విమర్శలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తుమ్మల మాట్లాడారు. రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వానికి విపక్ష నేతలు సహకరించకపోగా.. విమర్శిస్తున్నారు. 42లక్షల మందికి రుణమాఫీ చేశామని ఎప్పుడూ చెప్పలేదు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టినవి

2

## బ్యాంకాక్‌లో
# ఘోర ప్రమాదం

- మంటల్లో చిక్కుకొన్న స్కూల్ బస్సు
- 25 మంది చిన్నారులు మృతి



బ్యాంకాక్,
థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి టీచర్‌ను తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ఘటనలో మొత్తం 25మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్‌ల్యాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా మృతులకు సంతాపం తెలిపారు. విద్యార్థులు ట్రిప్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. థాయ్‌ల్యాండ్ రవాణశాఖా మంత్రి ఈ ప్రమాదం వివరాలను వెల్లడించింది. ''మొత్తం 44 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వీరిలో 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇప్పటివరకు 16 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లను రక్షించారు. మిగిలిన వారి విషయంపై ఇంకా స్పష్టత లేదు'' అని పేర్కొన్నారు. ఇటీరియర్ మంత్రి అనుతిన్ చర్నవిరకుల్ మాట్లాడుతూ మృతుల సంఖ్యను ఇంకా ధ్రువీకరించలేమని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన వారి సంఖ్య ఆధారంగా.. 25 మంది చనిపోయి ఉండొచ్చన్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా.. మృతదేహాలు ఇంకా బస్సులోనే ఉండిపోవడం గమనార్హం. ఈ ప్రమాదంపై ఆన్‌లైన్‌లో పోస్టు అయిన వీడియోల్లో బస్సు నుంచి నల్లటి పొగ, భారీగా మంటలు ఎగసిపడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల వయస్సు ఇతర వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఒక టైరు పేలిపోయినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ సంస్థ తాము 10కిపైగా మృతదేహాలను చూసినట్లు ఫేస్‌బుక్‌లో పేర్కొంది.

## బతుకమ్మ, దసరా ఉత్సవాలకు
# విస్తృత ఏర్పాట్లు చేయండి

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ మంత్రి కొండ సురేఖ
- వరంగల్ నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, అధికారులతో మంత్రి సమీక్ష



హైదరాబాద్ అక్షర విజేత,
బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ

2లో

## హరీష్‌రావు మరోసారి
# ప్రజలను రెచ్చగొడుతున్నారు



సిద్దిపేట, హైదరాబాద్ అక్షర విజేత,
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఫార్మర్ ఫాస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాధగోని చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ కొన్ని యూట్యూబ్ ఛానల్ లు హైడ్రా పై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. హైడ్రా బాధితులను మాజీ మంత్రి ఎమ్మెల్యే

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## రుణమాఫీపై అబద్ధాల ప్రచారం

లెక్కలోకి తీసుకోవాలని సీఎం చెప్పారు. పంటరుణాలు తీసుకున్న 42లక్షల మంది రైతుల వివరాలను బ్యాంకర్లు ఇచ్చారు. వారికి 31వేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉంది. రుణమాఫీ కాని వారి వివరాలు పంపాలని అడుగుతున్నాం. ఒకే నెలలో 22లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమ చేశాం. రూ.2లక్షలకు పైగా రుణం ఉన్న వారికి రూ.2లక్షలు వేస్తామని చెప్పాం. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలనే దుర్బుద్ధితో ఆరోపణలు చేస్తున్నారు. రైతుల పట్ల ఆయా పార్టీల నేతలకు ఉన్న అక్కసు అర్థమవుతోంది. పదేళ్లు పాలించిన పార్టీ నేతలు కూడా రుణమాఫీని విమర్శిస్తున్నారని తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బతుకమ్మ, దసరా ఉత్సవాలకు

## విస్తృత ఏర్పాట్లు చేయండి

పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూ ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో కరీమాబాద్ రంగలీల మైదానం(ఉర్సు గుట్ట) లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగర మేయర్ గుండు సుధారాణి, నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.తగినంత లైటింగ్ పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం, సీటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్ లు, అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. లైటింగ్, డస్టింగ్, బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు, గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు చెరువుల్లో గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతునన్నదని అన్నారు. మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తిగా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరపున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్, మెడిది మధుసూదన్,సందీప్ రంగశాయిపేట దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణ చందర్, రాంమూర్తి, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### హరీష్‌రావు మరోసారి

## ప్రజలను రెచ్చగొడుతున్నారు

**సిద్దిపేట, హైదరాబాద్ అక్షర విజేత,**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఫార్మర్ ఫాస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాధగోని చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ కొన్ని యూట్యూబ్ ఛానల్ లు హైడ్రా పై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. హైడ్రా బాధితులను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రెచ్చగొడుతున్నారన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్,భూ నిర్వాసితులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు హరీష్ రావుకు ఏడుపు రాలేదా? అని విమర్శించారు. మల్లన్న సాగర్ కొండపోచమ్మ భూ నిర్వాసితులకు 50% కూడా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. అక్రమ కట్టడాల విషయంలో మాజీ సీఎం కేసీఆర్ చేయలేని పని సీఎం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.హైడ్రా విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోదన్నారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల కష్టాల్లో ఉన్నప్పుడు అండగా దామోదర్ రాజానర్సింహా నిలిచారన్నారు.మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు

# నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడ్డ గాంధీ

నిలబెట్టుకున్నాడు. అహింసను ఊతకర్రగా చేసుకుని విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ వస్తు వినియోగం, అస్పృశ్యతా నివారణ వంటి కార్యక్రమాలను ప్రతిపాదించి, దేశవ్యాప్తంగా జాతీయోద్యమానికి విస్తృతమైన పునాదిని నిర్మించారు. జాతీయోద్యమాన్ని ఏకోన్ముఖంగా తీసుకుని పోవడానికి ఆయన అనుస రించిన అనేక పద్ధతుల్లో తన ఆహార్యం కూడా ఒకటి. అలాంటి వారినే తన వెంట ఉంచుకున్నారు. వారిని మాత్రమే ప్రోత్సహించారు. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి విప్లవభావాలున్న వారు ఆయనను అనుసరించలేక పోయారు. బ్రిటిషర్ల దాష్టీకాన్ని ఎండగడుతూ వారికి వ్యతిరేకంగా భారత జాతీయోద్యమం 1857లో ఉవ్వెత్తున ఎగిసినా దానికి ఓ ఉద్యమ పంథా లేదనే చెప్పాలి. అక్కడక్కడా వచ్చిన నిరసనలు బ్రిటిషర్లపై ఉద్యమించడానికి ఊతమయ్యాయి. అయితే గాంధీ ప్రవేశం తరవాతనే ఉద్యమం ఓ పద్ధతిలో ముందుకు సాగిందనే చెప్పాలి. ఆనాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటం లేదా తిరుగుబాటు దీర్ఘకాలం పాటు, బహుముఖంగా సాగింది. ఏ ఒక్కరి నాయకత్వంలో ఆది సాగలేదు. అనేకమంది తిరుగుబాటుదారులు తమకుతాముగా ముందు నిలబడి బ్రిటిషర్లను ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. అందుకే ఆనాటి పోరాటం లేదా జాతీయో ద్యమం పతాకస్థాయికి చేరలేదు. భగత్‌సింగ్ వంటి యోధుల ఉరిశిక్షల విషయంలో కానీ, దండి సత్యాగ్రహం సందర్భంగా చౌరాచౌరీలో ప్రజాగ్రహం విషయంలో కానీ గాంధీ తన మూల సిద్ధాంతాన్ని వదులుకోలేదు. ఉద్యమంలో హింస చెలరేగితే అనేక ఇతర సందర్భాలలో జనం ఆవేశాలను చల్లార్చిన తరవాతనే ముందుకు కదిలారు. తాను హిందువునే కానీ భారత సమాజం మత సమాజంగా ఉండకూడ దంటారు. సంపన్నులైన వారు సమాజ సంపదకు ధర్మకర్తలుగా వ్యవహరించి, ఇతరులను ఆదుకోవాలం టారు. మొత్తం మీద ఉద్యమానికి నైతికతను జోడించడం ద్వారా, కొత్త రాజకీయ వ్యూహరచన చేశారు గాంధీ.నాటి అతివాద హైందవ శక్తులు, కమ్యూనిస్టులు కూడా ఎవరి కారణాలకు వారు ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి విముఖంగా ఉన్న కాలంలో, గాంధీ క్విట్ ఇండియా నినాదానికి సిద్ధపడ్డారు. దేశవిభజన మాత్రం గాంధీ చరిత్రలో ఓ మచ్చగా మిగిలింది. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అక్కడ అవమానానికి గురైన తరవాత ఈ తెల్లవారి అహంకారాన్ని అణచివేసేందుకు భారత జాతీయ ఉద్యమంలో కీలకభూమిక కావాలన్న సంకల్పంతోనే రంగంలోకి దిగారు. తనకంటూ ప్రత్యేకతను రూపొందించుకుని బలవంతుడైన శత్రువును బలహీనమైన వ్యక్తిగా కనిపిస్తూనే ఎదరించే సాహసం చేసాడు. దక్షిణాఫ్రికాలో రైలుబండిలో ఆయనకు ఎదురైన చేదు అనుభవం నుంచి, బ్రిటిష్ పాలనలో మనిషిగా, భారతీయుడిగా తనకు హక్కులు లేవని గుర్తించాడు. అంతే కాదు, భారతీయుడు కావడం వల్లనే తనకు మానవహక్కులు లేవని తెలుసుకున్నాడు. ఈ తెలివిడిని భారతదేశంలోని కులవ్యవస్థకు అన్వయించి చూడాలని ఆయన అనుకోలేదు. డర్బన్ నగరంలో ఫీనిక్స్ ఇంట్లో ఉన్నప్పుడు, అతిథి ఉపయోగించిన మరుగుదొడ్డి శుభ్రం చేయనందుకు భార్య కస్తూర్బాను చలిరాత్రిలో తెల్లవార్లూ ఇంటివెలుపల ఉంచి శిక్షించాడు గాంధీ. ఆమె ఆ శిక్షను ఎంతో నిష్ఠగా అనుభవించడం చూసి, ఆయనకు సహనం, అహింసల గొప్పతనం తెలిశాయని అంటాడు. భారతదేశంలో అప్పటికే ఉన్న విప్లవ ధోరణులను మినహా యించడానికే అహింసను ఒక ప్రధాన ప్రాతిపదికగా ఆయన తీసుకున్నారని అనుకోవాలి. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వారి చర్యలను అంగీకరించ లేదు. వారితో తనకు పొగదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు.

## ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవమును పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయంలో వేడుకలను నిర్వహించారు. జిల్లా స్థాయి సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, వృద్ధాశ్రమాల నిర్వాహకులు , సమగ్ర శిశు పథక అభివృద్ధి అధికారిణి గల ఆద్వర్యంలో వృద్ధాశ్రమాలలోని వయో వృద్ధులకు వినోద కార్యకలాపాలు, ఆటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించి గెలుపొందిన వయో వృద్ధులకు బహుమతులను అందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సహకారంతో ఆరోగ్య శిభిరాలను ఏర్పాటు సి వారికి అవసరమగు మందులను ఉచితముగా పంపిణీ చేశారు. మోపాల్, కేష్ పల్లి గ్రామాలలో వయో వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కై సూచనలు తల్లిదండ్రుల వయో వృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం పై అవగాహన కార్యక్రమములు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ప్రతి అంగన్ వాడి కేంద్రములలో దాదాపు మూడు తరాల వయో వృద్ధులు మరియు పిల్లలతో "గ్రాండ్ పేరెంట్స్ డే" కార్యక్రమము నిర్వహించి వారిని సన్మానించడమైనది. ఈ వారోత్సవాలలో పాత కలెక్టర్ కార్యాలయము నుండి రాజీవ్ గాంధీ ఆడిటోరియం, తిలక్ గార్డెన్ వరకు వివిధ పాటశాలల విద్యార్థులతో, వయో వృద్ధులతో అవగాహణ ర్యాలీని గౌరవనీయులు శ్రీమతి సునీతా కుంచాల, జిల్లా జడ్జ్/ చైర్మన్ జండా ఊపి ప్రారంభించారు. తదుపరి న్యూ అంబేద్కర్ భవన్ నందు జిల్లా స్థాయి ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్ , మహిళా కమిషన్ మెంబర్ , జిల్లా సంక్షేమ అదికారిణి ఎస్.కే. రసూల్ బీ , సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు/ అసోసియేషన్స్/ ఫోరమ్స్/ క్లబ్స్/ సొసైటీల యొక్క ప్రతినిధులు బి. ఆంజనేయులు , టి. రాం మోహన్ , యం. రాజేశ్వర్ , దారం గంగాధర్ , టి. అశోక్ , నారాయణ రెడ్డి , యం. రవీందర్ , చిటుకుల భూమయ్య , ఆడెపు మనోహర్ , మురహరి , ఫయజుద్దిన్ , నారాయణ వర్మ , రాజ గౌడ్ , పల్లెపు సత్యనారాయణ , లాలన వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సునీతా , బంగారు సాయిలు , వయో వృద్ధులు , కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### సఖి జాతీయ మహిళా మండలి మణుగూరు

## ఆఫీసులో ఘనంగా బతకమ్మ సంబరాలు

### -నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



**అక్షర విజేత మణుగూరు**

పట్టణంలోని పరిసర ప్రాంత సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు హాజరై బతకమ్మ ఆటపాటలతో సందడి చేశారు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించిన మణుగూరు సఖీ జాతీయ మహిళా మండలి టీంకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను బ్రతకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ప్రతీక. తెలంగాణ ప్రజల ఆశా కెరటం, తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి. బతుకమ్మ సంబరాలు వచ్చాయంటే దసరా వచ్చిందని ఎంతో ఆనంద పడుతూ ఉంటాం తెలంగాణ సంస్కృతికి, ఆచార సంప్రదాయాలకు బతకమ్మ పండుగ ఆదర్శప్రాయం. తెలంగాణలో ఘనంగా జరుపుకుంటాం. బంధువులు, ఇంటి అల్లుళ్ళతో, స్నేహితులతో పది రోజులపాటు గ్రామ గ్రామాన ప్రతి పట్టణానాన, ప్రతి జిల్లాలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తాం మణుగూరు పట్టణంలో సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు మంచి పాటలతో, బతుకమ్మ ఆటలతో, బతుకమ్మ పాటలతో అలరించిన తీరు చాలా సంతోషదాయకమైనది, ప్రీతిపాత్రమైనదని సఖీ జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సఖిజాతీయ మహిళా మండలి నేషనల్ సెక్రెటరీ పూజారి జ్యోతి, నేషనల్ డైరెక్టర్ ఇటికల మాధవి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జన్న స్వర్ణలత, నేషనల్ కమిటీ మెంబర్స్ జీడిదేవి, తోటమంగా, మణుగూరు ఇంచార్జ్ వేముల స్వరూప, జిల్లా కార్యదర్శి బత్తుల సుజాత, జిల్లా సహాయ కార్యదర్శులు సిహెచ్ లావణ్య, గైని లక్ష్మీబాయి, గైని మౌనిక, దీపిక, జిల్లా గౌరవ అధ్యక్షురాలు వరలక్ష్మి తదితర సోదరీమణులు పాల్గొనడం జరిగింది

## మండల విద్యాధికారి మధు మోహన్‌కు ఘన సన్మానం



**అక్షరవిజేత,పాపన్నపేట**

హవేలి ఘనపూర్ మండల విద్యాధికారి మధు మోహన్ కు మండల పీఆర్ టీయూ ఘనంగా సన్మానించారు. మండల నోడల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న నాచారం మధుమోహన్ మండల విద్యాధికారిగా ఇటీవలే బాధ్యతలు తీసుకున్నారు. మంగళవారం హవేలీఘన్పూర్ మండల పిఆర్టియు టీఎస్ శాఖఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ మధు మోహన్ కు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షులు రెడ్డి గారి సుభాష్ రెడ్డి, ప్రధానకార్యదర్శి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, శ్రీనివాస్ , నందవరం రఘుబాబు, ,శ్రీహరి, సంగమేశ్వర్, వడ్ల సాయిలు, సంతోష్,శ్రీనివాస్ రాజు, త్యార్ల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, సత్యం,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ ను మర్యాద పూర్వకంగా కలిసి

# జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్..

**అక్షయ విజేత గద్వాల్ టౌన్**
గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో నందు నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియామకమైన నీలి శ్రీనివాసులు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ను సరిత తిరుపతయ్య దంపతులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి షేక్షావలీ ఆచారి,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,రామకృష్ణ,ఆనంద్ గౌడ్,కుర్వ శ్రీనివాసులు,ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి,గోపాల్ వర్మ, పెదొడ్డి రామకృష్ణ,లక్ష్మణ్, రామచంద్ర,కొండపల్లి



ఈశ్వర్, వీరన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే...

## వసతి గృహ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు







**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కొమురం భీం జిల్లా సిర్పూర్ టి మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించి వసతి గృహ పరిసరాలను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు అక్కడే హాస్టల్ నిద్ర చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటుందని ఈ క్రమంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రభుత్వ ఆదేశాల మేరకు హాస్టల్ నిద్ర చేయడం జరుగుతుందని తెలిపారు విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించాలని తెలిపారువిద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే...

# ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి హానరి డాక్టరేట్ అందుకున్న చింతపల్లి శ్రీనివాస్ గౌడ్...






**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండ మండలం,కొమ్మపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి హానరి డాక్టరేట్ అందుకున్నారు. హైదరాబాదులో జరిగినటువంటి తెలంగాణ సారస్వత పరిషత్తు లో ఏర్పాటు చేసినటువంటి సెమినార్లో ఈ అవార్డును స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా మరియు ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సెమినార్లో అవార్డును యూనివర్సిటీ వారు అందించారు. గత 20 సంవత్సరాల సమాజ సేవను గుర్తించి ఈ అవార్డును అందించినట్లు తెలిపారు. ఇదే ఉత్సాహంతో ముందుకు పోయి మరింత సేవలందిస్తారని తెలిపారు. అవార్డును అందించినటువంటి యూనివర్సిటీ ఛాన్సలర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రమశిక్షణ, శ్రద్ధతో పనిచేయడం ద్వారా ఉన్నత స్థానాన్ని పొందుతారు.

## ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఇబ్రహీంపట్నం యొక్క స్నాతకోత్సవ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొ.ఎస్.సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు తమ జీవితంలో అత్యున్నత స్థానంలోకి చేరుకోవాలని, సమాజ అభ్యున్నతికి పాటుపడాలని, విద్యార్థులు విద్యార్థి దశలో ఏ విధంగా క్రమశిక్షణతో ఉంటారో అదేవిధంగా తమ చదువులు పూర్తి చేసిన తర్వాత కూడా క్రమశిక్షణతో మెలగాలన్నారు. చేసే పనిపై శ్రద్ధ, భక్తి ఉంటే కచ్చితంగా ఏ ఉద్యోగంలోనైనా విజయం సాధిస్తారు అని తెలిపారు. కళాశాల చైర్మన్ డా.జి నాగయ్య మాట్లాడుతూ తమ కళాశాలలో అత్యుత్తమ అధ్యాపక బృందంతో విద్య భోధన అందిస్తున్నామని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డా.డి ప్రదీప్ కుమార్, డైరెక్టర్ డా.ఈశ్వర ప్రసాద్, జి.భగత్, ప్రిన్సిపాల్. డా.పి.శేఖర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.సుబ్బారావ్, డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండలో తెలుగు సాహితీ సుగంధం పుస్తకావిష్కరణ...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న తెలుగు సహాయచార్యులు జి కోటేశ్ రచించిన తెలుగు పోటీపరీక్షల పుస్తకం "తెలుగు సాహితీ సుగంధం" పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మంగళవారం ఆవిష్కరించారు. కళాశాలలో పని చేస్తూ విద్యార్థుల కోసం తమ సమయాన్ని కేటాయించి కోటేష్ తెలుగు సాహితీ సుగంధం అనే మంచి పుస్తకాన్ని రాయడం గొప్ప విషయమని కొనియాడారు. అన్ని తరగతుల వారికి ఉపయోగపడుతుందన్నారు.

## మౌంట్ఫోర్ట్ హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు




**అక్షర విజేత ఖమ్మం :-**
మౌంట్ఫోర్ట్ హై స్కూల్ లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు . పిల్లలు వారి తల్లిదండ్రుల చేత బతుకమ్మలను అందంగా అలంకరించుకొని పాఠశాలలో బతుకమ్మ ఆటను ఆడటం జరిగింది . ఆశ్వయుజ మాసంలో దేవినవరాత్రుల వైభవం గురించి మరియు తొమ్మిది రోజుల బతుకమ్మ పేర్లు ఆ రోజు చేసే నైవేద్యాలను గురించి మరియు దసరా పండుగ యొక్క విశిష్టతను గురించి విద్యార్థిని , విద్యార్థులకు చక్కగా వివరించడం జరిగింది . న్యాయనిర్ణేతలుగా సత్యమార్గం సేవాసమితి అధ్యక్షురాలు శ్రీలక్ష్మి , అనిత మరియు మంజుల వ్యవహరించారు . ఈ వేడుకలలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ జాన్పాల్ , బ్రదర్ జోష్ , మరియు థామస్ మథాను , ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని , విద్యార్థులు వారి తల్లితండ్రులు ఈ బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు

## జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్ గారిని ఘనంగా సత్కరించిన మున్సిపల్ చైర్మన్



**అక్షర విజేత గద్వాల్ టౌన్**
గద్వాల జిల్లా కేంద్రంలోని లినూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నీలి శ్రీనివాసులు ఎనికైనా సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ స్వగృహం నందు వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గ్రంథాలయ చైర్మన్ కీ బుద్ధుని విగ్రహాని బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కేశవ్ కీ నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రీమన్నారాయణ మహేష్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్ రంజిత్ ఈశ్వర్ జనార్దన్ రెడ్డి క్రాంతి దౌలు వడ్డేకృష్ణ రాంచందర్ కృష్ణమూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు.

## నెత్తుటిధారలవిప్లవగీతం!ఎర్రమల్లెల పాటగాడు!! అరుణోదయ నాగన్ను-

### -కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత, డాక్టర్ పసునూరి రవీందర్.

అక్షర విజేత ముదిగొండ :-

**యాభైయేళ్ల పోరాటపాట నాగన్న**

**“నేను మీ చప్పట్ల కోసం పాడడం లేదు**

**నేను మీ పొగడ్తల కోసమూ పాడడం లేదు**

**నేను నా దేశం కోసం పాడుతున్నాను!**





నా ప్రజల కోసం పాడుతున్నాను!!” ఇవి ఉరికంబం ఎక్కే ముందు చీలి దేశ ప్రజాగాయకుడు విక్టర్ జారా పలికిన మాటలు. ఈ మాటలు తెలుగు నేల మీద ప్రజా గాయకుడు నాగన్నకు సరిగ్గా సరిపోతాయి. నాగన్న కూడా తన కోసం పాడలేదు. తన కుటుంబం కోసమూ పాడలేదు. ఈ నేల విముక్తి కోసం గొంతెత్తిన సిసలైన ప్రజా కళాకారుడు నాగన్న. నాగన్న పాట గురించి మాట్లాడుకోవడం అంటే తెలుగు నేల సాంస్కృతిక చరిత్రను ఒకసారి తడిమి చూసుకోవడమే. ఎమర్జెన్సీ రోజుల కంటే ముందే పోరాట పాటగా మొదలయ్యాడు నాగన్న. తాను పని చేసిన అరుణోదయ సంస్థ పేరునే తన ఇంటి పేరు చేసుకున్న పోరుకేక నాగన్న. ప్రజా ఉద్యమాలకు పాటే ఆయుధం. ఆ పాటను భుజానికెత్తుకొని తాను పుట్టిన పల్లెను మరిచి, యిల్లును మరిచి పోరుబాటల్లో సాగిపోయిన కంచుకంఠం నాగన్న. నాగన్న పాటెత్తుకుంటే మన ముందు ఒక ఉప్పొంగే జలపాతం పోటెత్తుతుంది. ప్రజా పోరాటాల శక్తి తాండవమాడుతుంది. అమరవీరుల ఆశయం నాగన్న పాటరూపమై కన్నీళ్లు పెట్టిస్తది. కల్లం నిండా గింజలున్నా పల్లెం నిండా మెతుకులు ఎందుకు లేవన్న ప్రశ్నల కొడవలిని ఎత్తుతది. రామనర్సయ్య అమరత్వాన్ని చిలుకల గుట్ట అడవిలో కోయిలమ్మై గానం చేస్తది. దశాబ్దాలు గడిచినా ఇంకా నాగన్న గొంతు వన్నె తగ్గకుండా ఖన్నుమనే తీరు ఆశ్చర్యం గొలుపుతుంది. దిక్కులేనోళ్ల దీనబంధువై నాగన్న గొంతు గొప్పగా ఓదార్చుతుంది. బలహీనుల పక్షాన నిలబడి బండెడు భరోసాను అందిస్తుంది. అట్లా మూడుతరాలను తన పాటతో ఆలోచింపజేశాడు నాగన్న. ఇవాళ్టికీ ఏ ఆదివాసీ గూడేనికి పోయినా, సెవెన్ సీటర్ ఆటోలో మారుమూల పల్లెకుపోయినా ఎదురొచ్చి పలకరించేది నాగన్న పాటే. అట్లా పోరాట పాటకు శాశ్వత చిరునామాగా మారిన నాగన్న జీవితం పూలబాట కాదు. పోరాటాల గుమ్మం ఖమ్మం మట్టిని పిడికిట పట్టుకొని బయల్దేరిన పోరుపాటల సైరన్ నాగన్న. తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో నిరుపేద కల్లుగీత కార్మికుని యింట్లో పుట్టిన నాగన్నకు చిన్ననాటి నుండే పాటే తోబుట్టువు. మేకల కాసే బాలకార్మికునిగా బతుకును ఈడ్చినవాడు. పెత్తందారుల చేతుల్లో ఎన్నో అవమానాలు పడి రాటుదేలినవాడు. తన పరిస్థితే ఇట్లా ఉంటే వెలివాడల దు:ఖం ఇంకా ఎట్లున్నదో అని ఆలోచించిన చింతనాపరుడు. ఈ బతుకులు మారాలె. ఈ బాధలు పోవాలె. ఈ ఆకలి, కన్నీరు, అవమానాలు లేని లోకాన్ని సాధించాలె. అదే ఆయన తపనైంది. ఆ తపనకు విప్లవోద్యమం ఊతమిచ్చింది. శ్రీపాద శ్రీహరి వంటి వారు స్థాపించిన బడిలో వయోజన విద్య నేర్చుకున్నాడు నాగన్న. అక్కడే నాగన్న పాటల ప్రస్థానానికి బీజం పడ్డది. పిండిప్రోలులో 1978లో పిడిఎస్‌యు రాష్ట్ర కౌన్సిల్‌లో “భూమి భాగోతం” నాటికకు నాగన్న ప్లేబ్యాక్ సింగర్‌గా గళమెత్తిత్తే నాటిక చూస్తున్నవారి నెత్తురు సలసలామరిగిపోయింది. అలాంటి జీవశక్తి కలిగిన గొంతు నాగన్నది. తెలంగాణ సామాజిక వ్యవస్థలో అగ్రవర్ణ ఆధిపత్యం అవిభాజ్యమైంది. ఆ పెత్తనాల మీద ప్రజా పోరాటాలు వెల్లువలా వచ్చాయి. ఆ పోరాటాల్లో నాగన్న తన కర్తవ్యాన్ని నిర్ణయించుకున్నాడు. కళాకారుడిగా తన బాధ్యతను గుర్తించాడు. సుబ్బారావు పాణిగ్రాహి వారసుడుగా నిలబడ్డాడు నాగన్న. సామాజిక చలన సూత్రాలను అర్థం చేసుకోవడానికి పుస్తకాల మీద ఆధారపడలేదు నాగన్న. సమాజమే తన అధ్యయన క్షేత్రం. అట్లా ప్రజల్లో నుండి వచ్చిన ప్రజా కళాకారుడు నాగన్న. ప్రజల జీవితాన్ని దగ్గరగా చూసి, పీడితుల పక్షాన నిలబడి పోరాటం చేసిన నాయకుడు నాగన్న. 1975-79 మధ్య నడిచిన కాలం నాగన్నకు అనేక అనుభవాలు నేర్పింది. పాటకోసం, ప్రజలకోసం నిలబడితే మూడుసార్లు జైలుకు పంపింది ప్రభుత్వం. ఎమర్జెన్సీ కాలంలోనే కాదు, ఆ తదనంతరం ప్రజాపోరాటాల్లో గొంతెత్తడం ఎంత సాహసమో నాగన్నకు తెలిసి వచ్చింది. అయినా వెనుకాడని ధైర్యం నాగన్నది. తానే కాదు, తన సహచరి లక్ష్మిని కూడా ఉద్యమంలోకి తీసుకొచ్చి కళాకారిణిని చేశాడు నాగన్న. ఇవాళ తన కొడుకు అజయ్ కూడా తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకోవడానికి కారణం నాగన్న ఆదర్శ జీవితం. తరం నుండి తరం మారుతుంటే విలువలు మారుతుంటాయి. తాత్కాలిక సుఖాల కోసం కళాకారులు పాటను తాకట్టు పెట్టుకునే కాలమిది. ఈ కాలన కూడా నాగన్న తన అంకితభావాన్ని వదులుకోకపోవడం అసలైన ఆదర్శం. కళ కళకోసం కాదు, కళ ప్రజల కోసమని నమ్మినవాడు గనుకనే ఏనాడు వెనకడుగు వేయలేదు. ప్రజా ఉద్యమ క్షేత్రం నుండి పక్కకు తప్పుకున్నది లేదు. విలువలతో జీవించడం మాటల వరకే పరిమితమైన ప్రస్తుత పరిస్థితుల్లో ఈ తరానికి నాగన్న ఒక నిలువెత్తు మార్గదర్శకుడు. సిద్ధాంతాలను వల్లె వేస్తూ పబ్బం గడుపుకునే నాయకులున్న కాలానికి నాగన్న లాంటి వారు మినహాయింపు. నచ్చిన దారిలో సిద్ధాంతానికి కట్టుబడి జీవించాలంటే ఎంతో పట్టుదల కావాలి. ఆ పట్టుదలను పట్టువదలకుండా సాధన చేస్తున్న పోరాట పాట నాగన్న. నిజాయితీ, నిరాడంబరత తన వ్యక్తిత్వపు లక్షణాలుగా మలుచుకున్న ప్రజా కళాకారుడు తాను. ఒక్కపాట రాసి రాత్రికి రాత్రే సెలబ్రిటీలుగా మారాలనుకునే మరుగుజ్జు తరం నాగన్న వంటి వారిని చూసి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. లాకప్‌లు, లాఠీ దెబ్బలు, జైలుగోడలు నాగన్న అకుంఠిత దీక్షను ఏ మాత్రం భగ్నం చేయలేకపోయాయి. ప్రజా కళాకారుడు ఎట్లా బతకాలో బతికి చూపిస్తున్న ప్రజాగొంతుక నాగన్న. అందుకే నాగన్న ఒక నడుస్తున్న చరిత్ర. ఇల్లందు నుండి ప్రతీ మారుమూల పల్లె సందుదాకా సాంస్కృతిక పతాకను రెపరెపలాడించిన ఈ కంచుకంఠపు అరశతాబ్దపు కృషికి నిత్య పేదరికం తప్ప మరేమి దక్కలేదు. అయినా నాగన్న, అతని కంఠం దిగులు చెందింది లేదు. ప్రజలకోసమే ప్రాణమిచ్చే అమరుల దారిలో ఇంకా అలుపెరుగకుండా కొనసాగుతోంది. నాగన్న కంఠంలో ఉండే ఆర్ద్రత, ఆవేదనలు ఈ దేశంలోని బడుగు, బలహీన వర్గాల, కులపీడిత ప్రజల దు:ఖపు వేదన నుండే ఉబికి వస్తాయి. ఉద్యమాల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేయడంలో నాగన్న పాట వందలాది అమరుల తల్లుల వలపోత. దోపిడి కోటల మీద యుద్ధం ప్రకటిస్తే వేల ఫిరంగుల పెట్టు. నాగన్న వంటి గళం తెలుగు ప్రజలకు ఉండడం జాతి గర్వించదగిన విషయం. నాగన్న వంటి నిజమైన కళాకారులు అందించే స్ఫూర్తే ఇవాళ అనేకమంది కళాకారులను తయారు చేసింది. ప్రజా ఉద్యమాల జ్యోతిని ఆరిపోకుండా కాపాడుతున్నది. నాగన్న కేవలం పాడే కళాకారుడు మాత్రమే కాదు. నాగన్నలో బహుముఖ కృషి ఉన్నది. అరుణోదయ నాయకులు కానూరి దగ్గర నేర్చుకున్న బుర్రకథను గంటకు పైగా అవలీలగా ఆలపించడం నాగన్న గానశక్తికి నిదర్శనం. అలాగే నాగన్న ప్రజా ఉద్యమవసరాల్లో వందకు పైగా పాటలు రచించాడు. కార్మిక, కర్షక, విద్యార్థి, తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పాటలు మార్మోగాయి. సారా వ్యతిరేక ఉద్యమంలో నాగన్న రచించి పాడిన పాటలు సినీ మాధ్యమాల ద్వారా జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయి. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏర్పడిన 1979నుండి నేటి వరకు అదే సంఘంలో ప్రజా కళాకారునిగా కొనసాగడం నాగన్న అలుపెరుగని కృషికి నిదర్శనం. అరుణోదయ రామారావు, వంగపండు, గూడా అంజన్న వంటి వారితో పాటు కలిసి ఆడిపాడిన నాగన్న పలుమార్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా పని చేశాడు. ఎక్కడ ప్రజా సమస్య ఉంటే అక్కడ పాటతో వాలిపోయాడు. తన గళంతో, కలంతో బాధితులకు అండగా నిలిచాడు. నాగన్న వంటి వారి త్యాగమే ఈ సమాజానికి సామాజిక స్పృహను అందిస్తున్నది. ఐదు దశాబ్దాల పాటు ప్రజా కళాకారునిగా అనేక ఆటుపోట్లను చూసిన జీవితం నాగన్న సొంతం. కాలం కార్పోరేటు రెక్కల గుర్రమెక్కి డబ్బు చుట్టూ చక్కర్లు కొడుతున్నా, నాగన్న వంటి వారి ఆచరణను అణువంతైనా కదిలించలేకపోయింది. అంతటి నిబద్ధత కలిగిన జీవితం నాగన్నది. ఎమర్జెన్సీ చీకటి రోజులను చూసిన నాగన్న కొంచెం కూడా చలించలేదు. ఆ తరువాత వచ్చిన అనేక ప్రభుత్వాలు నిర్బంధాలను ఆశ్రయించినా పాటను వదిలిపెట్టలేదు. యోచన వంటి ప్రజాకవులు రచించిన పాటలు నాగన్న గొంతులో అత్యద్భుతంగా ఒదిగిపోయాయి. అమరవీరులను తిరిగి బ్రతికించాయి. మనకు అరుణోదయ రామారావు లేని లోటును పూడ్చే ఒకే ఒక్క గొంతుక నాగన్న అంటే అతిశయోక్తి కాదు. ఈ నలభై వసంతాల కాలంలో పాటతో వేలాది ప్రదర్శనలు ఇచ్చిన ఈ మహా కళాకారుని కృషికి ఈ సమాజం రుణపడి ఉంది. ఆయన పాటలను పుస్తక రూపంలోకి తీసుకురావాలి. ఆయన చేసిన సాంస్కృతిక కృషి నుండి ఈ తరం ఎంతో నేర్చుకోవాలి. పాటను సామాజిక బాధ్యతతో సృజించాలనే విషయాన్ని గ్రహించాలి.

## గురునానక్ విద్యాసంస్థలో జాతీయ స్థాయి “అండర్ 25 సమ్మిట్ “.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్య సంస్థలు, యూనివర్సిటీ సంయుక్తంగా జాతీయ స్థాయి “అండర్ 25 సమ్మిట్”ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం విద్యార్థులు తమ నిర్దిష్ట డొమైన్‌కు మాత్రమే పరిమితం కాకుండా పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుని వారిలో ఉన్నటువంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నూతన ఆవిష్కరణలను ఆవిష్కరింప చేసే దిశగా విద్యార్థులను తీర్చి దిద్దే వేదికగా నిర్మాణం చేయడం, కార్యక్రమంలో యువ ప్రతిభావంతులైన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడం జరిగింది. సదస్సుకు అతిధులుగా అరవింద్ కృష్ణ, ప్రముఖ అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు, చలనచిత్ర నటుడు, వర్ధమాన యువ నేపథ్య గాయకులలో ఒకరైన కునాల్ కిషోర్ తన గాత్రం తో విద్యార్థులను అలరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయడంతోపాటు విజయవంతమైన కెరీర్‌కు వ్యూహాలను ఎలా రూపొందించుకోవాలి వాటిని అమలు చేసే విధంగా ఏవిదంగా సన్నద్ధం కావాలి అనే అంశాలపై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్మన్ గురునానక్ విశ్వ విద్యాలయ ఛాన్సలర్ జిఎస్ కోహ్లి, విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని మాట్లాడుతూ అతిధులుగా విచ్చేసిన క్రీడారంగ, చలన చిత్ర రంగానికి సంబందించిన వారికి అభినందనలు తెలుపుతూ విద్యార్థులు తమ కెరీర్ లో ఉన్నత విజయాలు సాధించేలా అందుకు అనుగుణంగా వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించి భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించే దిశగా తమ సంస్థ అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు మరో మెయిలు రాయిని చేరుకొని తమ లక్ష్యాలను అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ రెడ్డి, డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకట రావు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పార్థసారథి, మిస్టర్ వినయ్ చోప్రా, డైరెక్టర్ కార్పొరేట్ రిలేషన్స్ ఇతర విభాగ అధిపతులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## హరీష్ రావు అండదండలతోని కేటీఆర్ మంత్రి సురేఖ పైన సోషల్ మీడియాలో ట్రోలింగ్

### కేటీఆర్ పై మహిళ కాంగ్రెస్ సిద్దిపేట డిస్ట్రిక్ట్ సెక్రటరీ చెరుకు సుమలత ఫైర్

అక్షర విజేత, కొమురవెల్లి:

ఇటీవల దుబ్బాకలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ నేత మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సోదరీ మంత్రి కొండ సురేఖ మెడలో నూలు దండా వేశారు. రఘునందన్ రావు కొండ సురేఖ మెడలో నూలు దండా వేయడంపై బీఆర్ఎస్ నేతలు కొందరు సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. ట్రోలింగ్ వ్యవహారంపై కాంగ్రెస్ మహిళా సిద్దిపేట డిస్ట్రిక్ట్ సెక్రటరీ చెరుకు సుమలత కేటీఆర్, హరీష్ రావు బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా చెరుకు సుమలత మాట్లాడుతూ బిజెపి ఎంపీ రఘునందన్ రావు గౌరవ సూచికంగా మంత్రి సురేఖకి నూలు దండా వేస్తే దానిని బిఆర్ఎస్ వారు సోషల్ మీడియాలో అసభ్యకరంగా ట్రోల్ చేయడం సిగ్గుచేటు అన్నారు. కేటీఆర్ మీ ఇంట్లో ఆడవాళ్లకు మీ చెల్లి పైన ఇలాగే ట్రోల్ చేస్తే మీకు ఎలా ఉంటుందో చెప్పాలని ప్రశ్నించారు. మంత్రి సురేఖ తన పైన చేసిన ట్రోలింగ్ చూసి చాలా ఆవేదనతో కన్నీళ్లు పెట్టుకోవడం చాలా బాధాకరమని అన్నారు. టిఆర్ఎస్ సోషల్ మీడియా వారు ఇప్పటికైనా సోషల్ మీడియాలో అసభ్యకరమైన ట్రోలింగ్ చేయడం మానుకోవాలని లేనియెడల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ హరీష్ రావును బజార్లో ఊరికించే పరిస్థితులు తెచ్చుకోవద్దని మంత్రి సూర్య కపై చేసిన ట్రోలింగ్ పైన వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.



## బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

అక్షర విజేత, ఏర్గట్ల :

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లోని ఏర్గట్ల మండల కేంద్రంలో గల బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి అధ్యక్షతన బిజెపి పార్టీ మండల కార్యకర్తల, నాయకుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీనియర్ బిజెపి నాయకులు పుప్పల శివరాజ్ కుమార్ మాట్లాడారు. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ,ప్రతి బూతులో 2003 పైగా బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ యాప్ లో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు పూర్తిస్థాయి వివరాలు పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బద్దం నరేష్, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, శక్తి కేంద్రం ఇన్చార్జి నాయకులు, పోలింగ్ బూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పామ్ ఆయిల్ రైతులకు దసరా కానుక : మంత్రి తుమ్మల

## రూ. 17,043 కు పెరిగిన పామాయిల్ గెలల ధర.



అక్షర విజేత ఖమ్మం :-
పామాయిల్ రైతులకు అధిక ధరలను అందించి, రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలనే ఉద్ధేశ్యంతో, ముడిపామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ఆదుకొనేవిధంగా చర్యలను తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ని కోరిన విషయం తెలిసిందే.ఇందుకనుగుణంగా, కేంద్రప్రభుత్వం ఇటీవల ముడి పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనివలన ముడిపామాయిల్ గెలల ధర రూ. 14,392 నుండి అమాంతం రూ. 2651 పెరిగి ప్రస్తుతం రూ. 17,043 చేరుకుంది. పెరిగిన ధరలు ఈ నెల నుంచే అమలులోకి రానున్నాయి. దీనివలన రైతులకు ఈ నెలలలో అదనంగా రూ. 12 కోట్లు లబ్ధి చేకూరనుంది. గతంలో ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడం వలన ఆయిల్ పామ్ గెలల ధర తగ్గి రైతులు నిరాశ పడడమే కాకుండా, కొత్తగా ఆయిల్ పామ్ వైపు సాగు వేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపించిందని మంత్రిగారు పేర్కొన్నారు.ఇది దృష్టిలో ఉంచుకుని, ఇటీవల మన రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కి ఈ విషయంపై మంత్రి తుమ్మలతో పాటు ఆయిల్ పామ్ రైతులు కూడా ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మంత్రి చొరవతో సెప్టెంబర్ 13 న కేంద్ర ప్రభుత్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో 44,444 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుండి సాలీన 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి రావడం జరుగుతుంది.. ఈ ధరల పెరుగుదల వలన 9,366 మంది ఆయిల్ పామ్ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.పామ్ ఆయిల్ దిగుమతిపై భారత ప్రభుత్వానికి సంవత్సరానికి 80 వేల కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యం ఖర్చవుతుందని, దిగుమతి సుంకాలు విధించడం వలన దేశంలోని పామ్ ఆయిల్ రైతులు, ముఖ్యంగా తెలంగాణ పామ్ ఆయిల్ రైతులు ప్రయోజనం పొందుతారని, అంతేకాకుండా గెలల ధరల పెరుగుదల వలన నూతనంగా రైతులు పామ్ ఆయిల్ వైపు మొగ్గు చూపే అవకాశం ఏర్పడనుందని త్రిపేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం (31) జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు (14) కంపెనీలకు అనుమతులివ్వడం జరిగిందని, ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.23 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు కిందకు తీసుకురావడమైందన్నారు. పెరిగిన ధరల నేపథ్యంలో రాష్ట్రంలో చాలా మంది రైతులు పామాయిల్ సాగు వైపు చూసే అవకాశం ఉందని, కావునా ఆయిల్ పాం కంపెనీలు ఇందుకోసం సన్నద్ధం కావాలని మంత్రికోరారు. పామ్ ఆయిల్ సాగు చేయాలనుకునే రైతుల కోసం పామాయిల్ మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పామాయిల్ రైతుల సంక్షేమం, ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎళ్లవేలలా కృషి చేస్తుందని, ఈ సందర్భంగా మంత్రిపేర్కొన్నారు.

## ఆల్ఫా జోలం, గంజాయి సరఫరా జరగకుండా నియంత్రణకు కృషి చేయాలి

# హో మంత్రి జూపల్లి కృష్ణారావు



అక్షర విజేత మోర్తాడ్ :
నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లో నూతన ప్రోహిబేషన్ ఎక్సైజ్ భవన పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని, భీంగల్ మండల కేంద్రంలో ప్రో ప్రోహిబేషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నూతన భవనాల ను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక, సాంస్కృతిక, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించారు. నూతన భవనం ప్రారంభించిన అనంతరం, నూతన ప్రోహిబేషన్ ఎక్సైజ్ నూతనభవన కార్యాలయంలోఅన్ని గదులను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించి, అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో, పట్టణాలలో కల్లులో కలిపే అల్ఫజోలం, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు సరఫరా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా గ్రామాలలో మహిళల, నిరుపేదల కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, సీ.ఎం. రేవంత్ రెడ్డి గ్రామాలలో బెల్ట్ షాపులు తొలగించేందుకు త్వరలోనే చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ కానిస్టేబుళ్ల ప్రమోషన్ విషయంలో నిజాంబాద్ ఎక్సైజ్ కానిస్టేబుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం మంత్రికి మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎక్సైజ్ అధికారులు పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్డిఓ రామా గౌడ్, రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ సొసైటీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సంక్షేమ అభివృద్ధి చైర్మన్ తాహేర్ బిన్ హందన్, ఎక్సైజ్ డి.సి. సోమిరెడ్డి, ఎక్సైజ్ సూపర్డెంట్ కే. మల్లారెడ్డి, మోర్తాడ్ ఎక్సైజ్ సీ.ఐ. గుండప్ప, మండల భీంగల్ మండల ఎక్సైజ్ అధికారులు, జిల్లా ఎక్సైజ్ అధికారులు, మండల వివిధ శాఖల అధికారులు, తాసిల్దార్ ఎన్. సత్యనారాయణ, ఎంపీడీవో తిరుమల, ఏపీవో ప్రమీల, ఈజీఎస్ అధికారిని శకుంతల, వ్యవసాధికారి ఏవో, హరీష్, మండల ఐ.కె.పి. సీసీలు, మండల కాంగ్రెస్ నాయకులు, నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, మోర్తాడ్, కమ్మర్పల్లి,ఏరుగట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో హొరెత్తిన బతుకమ్మ సంబురయి

## బతుకమ్మలను పేర్చి ఆటాపాటల్లో విద్యార్థినీల హుషారు.

## పూజలు, చప్పట్లు, తాళాలు నృత్యాలతో బతుకమ్మ వేడుకలు.

అక్షర విజేత ఖమ్మం:-
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తున్న బతుకమ్మ సంబురాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం హొరెత్తాయి. పాఠశాల చిన్నారులు మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మలను శోభాయమానంగా పలు రకాల పూలతో పేర్చి బతుకమ్మకు గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల మైదానంలో తాము రూపొందించిన బతుకమ్మలను ఉంచి వలయాకారంలో బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా చప్పట్లు తాళాలతో నృత్యాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఒక్కేసి పువ్వేసి చందమామ, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పలురకాల గేయాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయునీలు పాఠశాల నుంచి బతుకమ్మలతో పాఠశాల మైదానం వరకు ప్రదర్శనతో కనువిందు చేసి సంబురాలు నిర్వహించారు. పలు రకాల నైవేద్యాలను గౌరీ మాతకు నివేదన చేసి అనంతరం నైవేద్యాలను అందరికీ పంచి ఆనందోత్సవాలతో బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పారు. అనంతరం బతుకమ్మలను నీళ్లలో నిమజ్జనం చేసే ప్రక్రియ ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు మన రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తూ విశ్వవ్యాప్తంగా ప్రతిష్టను పెంచుతున్నాయన్నారు. పుష్పాలనే భగవంతునిగా భావించి కొలిచే అరుదైన పర్వదినం బతుకమ్మ సంబరాల ద్వారా తొమ్మిది రోజులు నిర్వహిస్తున్నామన్నారు. తొలి రోజు జరిపే ఎంగిలిపూల బతుకమ్మ మొదలుకొని చివరి రోజున జరిపే సద్దుల బతుకమ్మ వేడుకల వరకు మహిళలంతా సమైక్యతను, అనుబంధాలను, ఆప్యాయతను, ఆనందాలను పంచుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.







## అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వైభవంగా బతుకమ్మ వేడుకలు



అక్షరవిజేత,చొప్పదండి:
చొప్పదండి మండలంలోని అర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, మంగళవారం పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను, విద్యార్థినిలు వైభవంగా నిర్వహించుకున్నారు. రంగురంగుల పూలతో పలువురిని ఆకట్టుకునేలా, బతుకమ్మ ఆట పాటలు ఆలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని సన్మానించిన జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్



అక్షర విజేత గద్వాల్ టౌన్
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియామకమైన నీలి శ్రీనివాసులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ను శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్ , మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, ఆర్ డి ఎస్ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి, నాయకులు ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ద

## వీణాదరి ఉన్నత పాఠశాలలో వైభవంగా బతుకమ్మ వేడుకలు

అక్షరవిజేత,చొప్పదండి:
చొప్పదండి మండల కేంద్రంలోని వీణాదరి ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా, అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేశారు. పాఠశాల విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులతో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థినిలు అందరూ కలిసి వివిధ రకాలైన పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. గౌరీ దేవిని పూజించారు. తదనంతరం బతుకమ్మలను పాఠశాల ఆవరణలో ఒకచోట పెట్టి కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ గౌరీదేవికి టెంకాయ సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. మహిళలందరూ సంబరంగా తొమ్మిది రోజులపాటు ఆడుతూ పాడుతూ సంబరం చేసుకుంటారు అని అన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు, ఉపాధ్యాయలు ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, సరిత, దివ్య, కవిత, దీపిక, సాహితీ, అనూష, తేజ, సువర్ణ, లక్ష్మీ మాల, సౌమ్య మరియు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# క్రీడలలో గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయిలో రాణించాలి

## మాజి మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**అక్షర విజేత ఆర్మూర్ :**
నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలోని కృషి హై స్కూల్ స్టేడియంలో జరిగిన ఎస్. జి. ఎఫ్. మండల అంతర పాఠశాల క్రీడోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ విచ్చేసి క్రీడా పోటీలను, మాజి మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. ప్రారంభించి , విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ గౌరవ వందనం ను స్వీకరించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల విద్యార్థులను, నిర్వాహకులను, పి.ఈ. టి. లను, ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల బృందం సభ్యులను ఉద్దేశించి మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. మానసిక ఉల్లాసానికి,ఆరోగ్యకరమైన జీవితానికి ,ఉన్నతంగా మన కెరియర్ తీర్చిదిద్దుకోవడానికి క్రీడలు ఎంతో అవసరం క్రీడలు అనేవి కేవలం ఫిట్ నెస్ కోసమే కాదు, జీవితంలో మనకు ఎదురు దెబ్బలు తగిలినపుడు వాటిని తట్టుకొని నిబ్బరంగా , మనో ధైర్యంగా ఉండటానికి క్రీడలు ఉపయోగపడతాయి. పిల్లలు క్రీడల్లో పాల్గొనడమే అదృష్టంగా భావించాలి. గెలుపోటములు సహజం..అన్నింటిని సమానంగా తీసుకోవాలి..అప్పుడే స్పోర్టింగ్ స్పిరిట్ విద్యార్థుల్లో అలవడుతుంది. ఈ క్రీడలు ఇంత గొప్పగా జరగటానికి కృషి చేస్తున్న





ఉపాధ్యాయ పీ.ఈ.టీల, బృందానికి, దాతలుగా ముందుకొచ్చిన వారికి, ఆతిథ్యం ఇచ్చిన కృషి పాఠశాల యజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. నాతో పాటు చిన్నప్పుడు ఆడిన ఎందరో ఇప్పుడు జిల్లాలో ఫిజికల్ డైరెక్టర్ లుగా ఉన్నారు. వారికి క్రీడల మీద ఉన్న మక్కువ తోనే జిల్లాలో,గ్రామీణ స్థాయిలో గొప్పగా క్రీడలు నిర్వహించు కోగలుగుతున్నమ్ గ్రామీణ స్థాయి నుండి క్రీడల్లో రాణించి రాష్ట్ర, దేశ స్థాయిలో ఆడిన వాళ్ళు ఉన్నారు వారిని మీరంత స్ఫూర్తిగా తీసుకోవాలి. జీవితంలో స్థిరపడటానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయి. తల్లిదండ్రులు ఎల్లప్పుడూ చదువు,మార్కులు ప్రామాణికం కాకుండా మీ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి. మా వియ్యంకుడు, వ్యాపారవేత్త దయానంద రెడ్డి జిల్లాలో అనేక పాఠశాల లకు బెంచిలు,కంప్యూటర్లు, డ్రెస్ మెటీరియల్,స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు.ఈ ఆటలకు బహుమతులు మరియు ఇతర అవసరాలకు దాతగ ముందుకొచ్చిన పద్మ జగదీష్ గారిని అభినందిచారు. మా తండ్రి స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డి గారు 30 ఏండ్లుగా క్రీడల్లో రాణించారు.ఈ ఆటలకు ఆతిథ్యం ఇచ్చిన రవీందర్ రెడ్డి మా స్వంత గ్రామం నుండి వచ్చిన వారు, ఆయనకు క్రీడలపై ఉన్న మక్కువ తోనే ఈ రోజు ఆతిథ్యం ఇచ్చారు.ఇలాగే ఇకముందు కూడా ముందుకు కొనసాగించాలని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల మార్చ్ ఫాస్ట్ కార్యక్రమం కల్చరల్ ప్రోగ్రామ్స్ అలరించాయి. మార్చ్ ఫాస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటో లు అందజేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అసెంబ్లీ కన్వీనర్లుగా జెస్సు అనిల్ కుమార్,మల్లికార్జున్ లు నియామకం

**అక్షర విజేత ఆర్మూర్ :**
ఆర్మూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల బిజెపి పార్టీ నాయకుల, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి న అనంతరం విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ మాట్లాడారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి జెస్సు అనిల్ కుమార్, బాల్కొండ నియోజకవర్గం నుండి మల్లికార్జున్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీ అసెంబ్లీ కన్వీనర్లుగా నియామకం చేస్తున్నట్లుగా ప్రకటించి రాబోయే ఎన్నికల కోసం ఆయా నియోజకవర్గాల్లో ఉన్న పట్టబద్రులను ప్రతి ఒక్కరిని కలిసి ఎన్రోల్మెంట్ చేయించడమే కాకుండా ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని దీనికై ప్రతి ఒక్క కార్యకర్త గతంలో ఎమ్మెల్యే, ఎంపీ ల విజయానికై ఏ విధంగానైతే కష్టపడి తమ కృషితో విజయాన్ని అందించారో,అదే స్ఫూర్తితో, అదే పట్టుదలతో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్,బాల్కొండ అసెంబ్లీ పట్టభద్రుల ఎమ్మెల్సీ కన్వీనర్లు జెస్సు అనిల్ కుమార్,మల్లికార్జున్ లు మాట్లాడుతూ.. ఈ నియామకానికి సహకరించిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కి, ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి కి,




బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి కి, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి కి ధన్యవాదాలు తెలియజేశారు. మాపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను పార్టీ అభివృద్ధికై, పట్టభద్రుల ఎన్రోల్మెంట్ కై మావంతుగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో భారతీయ జనతా మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎం.డి.కైజర్ ఆర్మూర్ నియోజకవర్గ,బాల్కొండ నియోజకవర్గ బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదత్త ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శ్రీదత్త ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీదత్త కళాశాలల చైర్మన్ నాగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సంబరాలలో పాల్గొని ప్రారంభించారు. ప్రస్తుత విద్యార్థులు నూతన విద్యార్థులను స్వాగతిస్తూ ఆటపాటలతో, సాంస్కృత నృత్యాలతో ఆకట్టుకున్నారు. సెక్రటరీ డాక్టర్ డి.ప్రదీప్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో పాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలి అని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్.పి.శేఖర్ బాబు మాట్లాడుతూ సెకండ్ ఇయర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు అని, ఫస్ట్ ఇయర్స్ విద్యార్థులు కూడా మెరుగైన ఫలితాలు సాధించాలి అని అన్నారు. డైరెక్టర్ జి.భగత్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.సుబ్బారావు అకౌంటెంట్ విజయ లక్ష్మి,




హెచ్ఓడి లు డాక్టర్ ఎం.వెంకటేశం, డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ రెడ్డి, సునీత, ఫహర, లక్ష్మి దేవి, కృష్ణ అర్జున, ప్రకాష్ రెడ్డి, పి.రఘు, కీర్తి వర్ధన్, సతీష్ గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నరు.

# తిరుపతి లడ్డు కల్తికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**అక్షర విజేత ఆర్మూర్ :**
అతి పవిత్రమైన ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన భారత దేశంలో ఏ.పీ.లో గల అతి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం, పుణ్యక్షేత్రం కు చెందిన, అతి పవిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ స్వామి వారిలడ్డును కల్తీ చేసి ప్రపంచవ్యాప్తంగా భక్తులకు తినిపించి హిందూ ధర్మాన్ని అపవిత్రం చేసిన ఎ. పి. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తో పాటు, తిరుమల తిరుపతి దేవస్థానం ఈ.ఓ.ను, ఆలయ చైర్మన్ వైబి సుబ్బారెడ్డిని కఠినంగా శిక్షించాలని, జిల్లా పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అదేగాం యాదగౌడ్ డిమాండ్ చేశారు. ఐదేళ్ల పాలనలో ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, లక్షలాది కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడడమే కాకుండ, తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రమైన అతి పవిత్ర లడ్డూను పంది నెయ్యితో, పశువుల బొక్కల నెయ్యితో లడ్డు తయారు చేయించి, హిందూ ధర్మాన్ని అపవిత్రం చేయడమే కాకుండా, లక్షలాది రూపాయల కక్కుర్తికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ను, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరారు. ప్రపంచంలోనే అతి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సేవలను ఉచితంగా అందించాల్సి ఉండగా, అధిక ధరలు పెంచి, అన్య మతస్తులకు అధికారాన్ని అప్పగించి, అపవిత్ర పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి సంబంధిత అధికారులపై, చైర్మన్ లపై చర్యలు చేపట్టాలని జిల్లా టిడిపి అధ్యక్షులతో పాటు నాయకులు డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద అన్యమతస్తులను అక్కడి నుండి వెంటనే ఏ.పీ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకొని అన్యమతస్తులను వెంటనే తిరుమల తిరుపతి దేవస్థానం నుండి పార దోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబిక, సత్యనారాయణ, బొబ్బ నరసింహారావు, లవంగా రాజు, నాగేశ్వరరావు, సలీం, నదీమ్, అజ్గర్, తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు న్యాయం చేయాలని కోరిన నిరుపేదల హక్కుల సాధన సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ మూర్తి ఆగి రెడ్డి, కో కన్వీనర్ కంకణాల బిక్షపతి




**అక్షర విజేత, కొమురవెల్లి:**
నిరుపేద హక్కుల సాధన సమితి సమావేశంలో సిద్దిపేట జిల్లా కన్వీనర్ మూర్తి ఆగిరెడ్డి కంకణాల బిక్షపతి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఇంతవరకు రేషన్ కార్డు ఇవ్వలేదు గత ప్రభుత్వాలు ఇస్తా అని ఇవ్వలేదు ఇప్పుడు రేషన్ కార్డు కీలకంగా మారడం వలన దాని ప్రాధాన్యత అవసరము మరింత ఏర్పడింది పెన్షన్ ఆరోగ్యశ్రీ ఇతర పథకాలకు గుర్తింపు పత్రంగా జత చేయడం వలన కీలకంగా మారడం వలన రేషన్ కార్డు పేద నిరుపేద ప్రజలకు త్వరగా ఇవ్వాలని కోరుతున్నాము అలాగే గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 1999 లో పేదలకు ఇచ్చిన 150 గజాల ఫ్లాట్లను గత కేసిఆర్ ప్రభుత్వము ధరణి పేరుతో తిరిగి గుంజుకుంది కావున వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము మీరు చేస్తున్న హైదరాబాద్ మంచిదే అయినప్పటికీ దానిలోని పేద నిరుపేద మధ్యతరగతి ప్రజలకు ప్రత్యామ్నాయం చూపాలని కోరుతున్నాము ఇందిరమ్మ ఇల్లు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా పరిశీలించి ఎవరికైతే అసలు ఇల్లు లేకుండా ఉన్నారు వారికి కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి





**అక్షర విజేత, మోర్తాడ్ :**
కమ్మర్పల్లి మండల కేంద్రానికి చెందిన న్యాయవాది ఏలేటి గంగాధర్ తల్లి చనిపోవడంతో, మండలంలోని చౌటుపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ తండ్రి మృతి చెందడంతో, నర్సాపూర్ గ్రామర్ కేంద్ర ఆర్ఎంపీ డాక్టర్ జనార్ధన్ ఆకాలమరణం, అదే గ్రామానికి చెందిన సుధాకర్ మృతి చెందడంతో వారి వారి కుటుంబ సభ్యులను బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన ఏలేటి ప్రవీణ్ పెదనాన్న చనిపోవడంతో, అదే గ్రామానికి చెందిన పిప్పర నాగన్న భార్య మృతి చెందడంతో, అదే గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తి చనిపోవడంతో ఆయా కుటుంబాల సభ్యులను సందర్శించి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఏరుగట్ల మండలంలోని తోర్తి గ్రామానికి చెందిన భూమేష్ తమ్ముడు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించి, ఆరోగ్య పరమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పర్యటన కార్యక్రమంలో ఆయా మండలాల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, నూతన కమ్మర్పల్లి మండల మార్కెట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ స్కూల్ లో భతకమ్మ సందడి

**అక్షర విజేత తల్లాడ:**
స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో మంగళవారం నుండి భాతకమ్మ సందడి మొదలయింది. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పాఠశాలకు సెలవు కావడంతో పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి మంగళవారం పూలతో బతుకమ్మను తయారుచేసి బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేశారు. బతకమ్మ దేవతకు పుష్పాలతో అలంకరించి బతకము కీర్తిని ఆలరించి నృత్యాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మరీ సోఫియా,కటికీ కృష్ణవేణి, నాగమణి, సమత, రోహిణి,రమాదేవి, బీజాన్, మనీషా, శ్రావణి, గీతాంజలి, చల్ల కృష్ణవేణి మరియు ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**అక్షరవిజేత,చొప్పదండి:**
చొప్పదండి మండలం లోని వెదురుగట్ట గ్రామంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు . పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి వేడుకలు ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతిక కార్యక్రమంలో ముందుండాలని , ప్రకృతి ని ఆరాధించే గొప్ప సంస్కృతి మనదన్నారు విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినిలు రంగురంగుల ముగ్గులు వేసి అందంగా తీర్చి దిద్ది తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను పెట్టి ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి ,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి ఉపాధ్యాయులు లక్ష్మణ చారి ,ఎల్లయ్య .కల్పనదేవి ,మధుసూదన్ ,వెంకటస్వామి ,శ్రీనివాస్ ,అనిత ,మహేష్ ,బాగ్యలక్ష్మి , అంగన్ వాడి టీచర్ రమాదేవి తో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# పట్టభద్రుకు బాసటగా నిలిచేందుకే రాజకీయాల్లోకి...
## - నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతా
## వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తా..

### గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం..

**అక్షర విజేత గజ్వేల్ :**
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు కరీంనగర్ , అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు... మంగళవారం గజ్వేల్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రైవేటు ప్రభుత్వ కళాశాల బృందంతో సమావేశం నిర్వహించి తనకు మద్దతు పలకాలని కోరారు అనంతరం మీడియా తో మాట్లాడారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు... విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు.. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం 1లక్ష 97 వేలు మాత్రమే ఓటును నమోదు చేసుజకున్నారని కేవలం 1లక్ష 7 వేలు మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.. ఈసారి ఎక్కువ మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలని ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా పర్యటిస్తూ ఓటు నమోదు పై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు.. గజ్వేల్ పట్టణంలో డాక్టర్స్ ని అడ్వకేట్స్ ని ఉద్యోగులను నిరుద్యోగులను పట్టబద్ధులను సుమారు 2000 మందిని కలిసి ఓటు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు...





# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన
# టిడిపి జిల్లా అధ్యక్షులు

**అక్షర విజేత, ఆర్మూర్ :**
ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ మండలంలో గల షాపూర్ గ్రామానికి చెందిన రోక్కడి సాయమ్మ, నర్సు బాయ్ లకు చెందిన ఇల్లు దగ్ధం కావడం తో, దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధిత రోక్కడి సాయమ్మ నర్సుబాయల బాధిత కుటుంబానికి జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ తక్షణ సహాయం కింద 5,000 రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు దంతాల ఆనంద్ బాధ్యత కుటుంబానికి నిత్యవసర వస్తువులు, ఇతరత్రా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకస్మాత్తుగా ఇల్లు దగ్ధమైన షాపూర్ గ్రామానికి చెందిన రోక్కాడి సాయమ్మ నర్సు బాయిల బాధిత కుటుంబానికి స్థానిక తహసిల్దార్ తో మాట్లాడి తక్షణ సహాయం కింద ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా జిల్లా టిడిపి పార్టీ కమిటీ సమావేశంలో బాధిత కుటుంబానికి పూర్తిస్థాయి ప్రభుత్వం ఆర్థిక సాయంతో పాటు చర్చించి, నివేదికను రూపొందించి జిల్లా కలెక్టర్కు అందజేస్తామని వారు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ పథంలో మొదటి ప్రాధాన్యత ఇల్లు దగ్ధమైన రోక్కడి సాయమ్మ నర్సుబాయిలకు, ఏ.పీ,సీ.ఎం. నారా చంద్రబాబు నాయుడుని కలిసి టిడిపి ప్రభుత్వపరంగా రెండు లక్షల వరకు ఆర్థిక సాయం అందించేలా చర్యలు చేపడుతామని వారు హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి వెళ్లి డబుల్ బెడ్ రూమ్ పథకం అందించేలా కృషి చేస్తామని టిడిపి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాద గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు దంతాల ఆనంద్ లు హామీ ఇచ్చారు.



## ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిని అభినందించిన ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ రవికుమార్



**అక్షర విజేత ఆర్మూర్ :** ఆర్మూర్ డివిజన్ నూతన ఏసిపి గా వెంకటేశ్వర రెడ్డి పదవిబాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆర్మూర్ ఎస్ .హెచ్ .ఓ. రవికుమార్ మొక్కను అందించి అభినందనలు తెలియజేశారు. ఆర్మూర్ ఏసిపి గా విధులు నిర్వర్తించిన బస్వారెడ్డి అడిషనల్ డీసీపీగా పదోన్నతి పై వెళ్ళారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎ.సి.పి గా వెంకటేశ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

## శివార్ వెంకటాపూర్ గ్రామాన్ని సందర్శించిన మర్కూక్ ఎస్సై ఓ.దామోదం



**అక్షర విజేత గజ్వేల్:**
మర్కూక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామాన్ని సందర్శించిన మర్కూక్ ఎస్సై ఓ.దామోదర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శివారు వెంకటాపూర్ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు.అదేవిధంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలు,పేకాట గురించి తెలిసినచో స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపవలసిందిగా చెప్పారు.బీహార్,ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కార్మికులను పనిలో చేర్చుకునేటప్పుడు వారి యొక్క ఆధార్ కార్డులను సేకరించి పోలీస్ స్టేషన్లో సమర్పించాల్సిందిగా తెలిపారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచితులకు ఓటిపి,ఇతర సమాచారం తెలుపకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తి ఎల్లమ్మ గుడి వద్ద అన్న ప్రసాద కార్యక్రమం



**అక్షర విజేత గజ్వేల్:**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో గౌడ సంఘం సభ్యులు ప్రతినెల చివరి మంగళవారం రోజు ఒకరు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా ఈనెల చివరి మంగళవారం రోజు తాడూరి దుర్గాప్రసాద్ గౌడ్ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబదాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి రాజేష్ గౌడ్,రామగౌడ్,బిఆర్ఎస్వి మండల యూత్ ప్రెసిడెంట్ మదన్ గౌడ్,రమేష్ గౌడ్,బాలస్వామి గౌడ్,సునీల్ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.

**అక్షరవిజేత,చొప్పదండి:**
చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మను రంగురంగుల, తిరొక పూలతో పేర్చి తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా ఆటపాట పాడినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలను, ఆచారాలను, పద్ధతులను, సంస్కృతులను చాటిచెప్పే ప్రాచీన పండుగని చిన్న, పెద్దా అనే బేదా భావాలు లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన ,కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, అరుణ, సంజన, అనూష, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్తారు

**అక్షర విజేత, మోర్తాడ్ :**
బాల్కొండ లో మోర్తాడ్ బి. ఆర్. ఎస్ .పార్టీ కార్యాలయంలో బాల్కొండ నియోజకవర్గం ..బి.ఆర్.ఎస్. పార్టీ అత్యవసర సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లా డీ.సీ.సీ.బీ. డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మోర్తాడ్ మండల పార్టీ అధ్యక్షులుఏలీయా, ఎయిర్ గట్ల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏ. రాజాపూర్ణానందం, రేగుంట దేవేందర్,ముస్కు భూమేశ్వర్,నాగధర్ రెడ్డి పలువురు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతఎమ్మెల్యేల హక్కులను కాలరాస్తూ, ప్రోటోకాల్ ఉల్లంఘనలు పాల్పడుతుందన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తున్నది వారు విమర్శించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా ఎమ్మెల్యే లేకుండానే కార్యక్రమాలను ప్రారంభించడం పట్ల ప్రోటోకాల్ ఉల్లంఘన ఉల్లంఘన కు పాల్పడుతూ, కాంగ్రెస్ రాజకీయాలు చేస్తుందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట, కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం విపక్ష ఎమ్మెల్యే హక్కులకు భంగం కలిగిస్తోంది వారు ఆరోపించారు. 30 తేదీ రోజున మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి సంవత్సరికం కార్యక్రమం నిర్వహించుకోవాల్సి ఉందని, ఇంకో రోజు కార్యక్రమాలు పెట్టుకోవాలని, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలియజేసినప్పటికీ, ఇదే అదనుగా భావించి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కార్యక్రమాలకు రాకుండ, చేయడానికి అదే రోజు బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం జరిగేలా, ఇన్చార్జ్ మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేలా ఉద్దేశ్యపూర్వకంగా ప్రారంభోత్సవాలు గావించారని వారన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడ్డారు అనడానికి నిదర్శనం గా నిలిచిందన్నారు. ప్రోటోకాల్ ఉల్లంగణ జరగటానికి ,స్థానిక కాంగ్రెస్ నాయకులు కారణం వారు ఆరోపించారు. అలాగే ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలోనే ఉండగా, ఈ రోజు ఎమ్మెల్యే సొంత మండలం వేల్పూర్లో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ప్రోటోకాల్ ప్రకారం కనీసం ఎమ్మెల్యే కి సమాచారం ఇవ్వకపోవడం కాంగ్రెస్ ఆధిపత్య, ప్రదర్శిస్తుందని, విపక్ష పార్టీ ఎమ్మెల్యేల ను విస్మరిస్తుందని, ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వానికి గడ్డుకాలం దగ్గర పడ్డదని వారన్నారు. గత మూడు రోజుల క్రితమే ప్రభుత్వం సోయా కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయాలని,ప్రవేట్ వ్యాపారులకు పంటలు ప్రభుత్వమే సోయా



కొనుగోలు ఏర్పాటు చేసి రైతులు కొనుగోలు కేంద్రాల్లో, సోయా పంటలు అమ్ముకొని, రైతుల కోసం, రైతులునష్ట పోకుండా ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేల హక్కులను కాలరాసే విధంగా, ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతూ, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తుంది అని అన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ,ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం తప్పదని అన్నారు. అధికారం ఎప్పుడు ఒకలా ఉండదని మారుతూ ఉంటుందని ,రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ నాయకులకు, ప్రభుత్వానికి ఇంతకు ఎక్కువ అనుభవించాల్సి వస్తుంది అని వారు హెచ్చరించారు. ఇక ముందైనా కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ పాటించి విపక్షాల ఎమ్మెల్యేకు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రారంభోత్సవాలు గావించాలన్నారు, లేనియెడల ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం వచ్చినపుడు తగిన గుణపాఠం చెబుతారని వారు ప్రోటోకాల్ నిబంధనలను పాటించని నేతలను, నాయకులను హెచ్చరించారు. ఈ సమావేశంలో మోర్తాడ్ మండలమాజి జెడ్పిటిసి బద్దం రవి,సొసైటీ చైర్మన్ బద్దం అశోక్ రెడ్డి,ఆనంద్,మోహన్ మాజీ వైస్ ఎంపీపీ, శ్రీనివాస్ ,దుగ్గేన రాజేందర్ గోపిడి సత్యనారాయణ,ఏనుగు రాజేశ్వర్, దేవన్న ఇంతియాజ్,గంధం మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థుల అలరించిన బతుకమ్మ వేడుకలు

**అక్షర విజేత, మోర్తాడ్ :**
బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, మహిళా అధ్యాపకుల బృందం సహకారంతో పూలను తీసుకువచ్చి, రంగు రంగుల పూలతో బతకమ్మలను పేర్చి, బతుకమ్మ ఆడే విద్యార్థినులు వివిధ తెలంగాణ వేషధారణలు ధరించి, బతుకమ్మలను నెత్తిన పెట్టుకొని, తెలంగాణ ఆట పాటలు, పాడుతూ, తెలంగాణ కోలాటాల తో నృత్యాలు చేస్తూ విద్యార్థులు ఆధ్యాపక బృందం, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు గ్రామస్తులను అలరింపజేశాయి. బతుకమ్మలను విద్యార్థిని, విద్యార్థులు , అధ్యాపక బృందం, మహిళఅధ్యాపక బృందం బతుకమ్మలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రగా గ్రామంలోని చెరువు వద్దకు తరలించి, చెరువుల బతుకమ్మలను నిమజ్జనం గావించారు. బతుకమ్మ గ్రామస్తులతోపాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల విద్యాధికారి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, మహిళా అధ్యాపక బృందం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థిని, విద్యార్థుల అలరించిన బతుకమ్మ వేడుకలుఅక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, మహిళా అధ్యాపకుల బృందం సహకారంతో పూలను తీసుకువచ్చి, రంగు రంగుల పూలతో బతకమ్మలను పేర్చి, బతుకమ్మ ఆడే విద్యార్థినులు వివిధ తెలంగాణ వేషధారణలు ధరించి, బతుకమ్మలను నెత్తిన పెట్టుకొని, తెలంగాణ ఆట పాటలు, పాడుతూ, తెలంగాణ కోలాటాల తో నృత్యాలు చేస్తూ విద్యార్థులు



ఆధ్యాపక బృందం, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు గ్రామస్తులను అలరింపజేశాయి. బతుకమ్మలను విద్యార్థిని, విద్యార్థులు , అధ్యాపక బృందం, మహిళఅధ్యాపక బృందం బతుకమ్మలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రగా గ్రామంలోని చెరువు వద్దకు తరలించి, చెరువుల బతుకమ్మలను నిమజ్జనం గావించారు. బతుకమ్మ గ్రామస్తులతోపాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల విద్యాధికారి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, మహిళా అధ్యాపక బృందం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ లు అందిస్తున్నాను

## బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**అక్షర విజేత, మోర్తాడ్ :**
తమ తల్లి అయిన మంజుల దేవి, తనతండ్రి వేముల సురేందర్ రెడ్డి నిత్యం ప్రజల సేవ చేస్తూ, రైతుల సంక్షేమానికి ఉద్యమాలు కొనసాగిస్తూ, ప్రజల ఆధార అభిమానాలు పొంది, తమ తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకే తాను తెలంగాణ ఉద్యమంలో నిరంతరం కొనసాగిస్తూ, కెసిఆర్ ఆశీర్వాదంతో టికెట్ పొంది బాల్కొండ గా ఎమ్మెల్యేగా గెలిచి పది సంవత్సరాలు బాల్కొండ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో, అన్ని మండల కేంద్రాల్లో, అన్ని అభివృద్ధి చేసి చూపించాలని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రోత్సాహంతోనే రైతుల అభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమ పథకాలను అందిస్తూ కృషి చేయడం జరిగిందన్నారు. ముందుగా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి మంజుల దేవి యాలాది సంవత్సరం అవుతున్న నేపథ్యంలో, ఎమ్మెల్యే తల్లి మంజుల దేవి ఏడాది కార్యక్రమాలు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తోపాటు, తనయుడు అజయ్ రెడ్డి, తమ బంధువుల మధ్య తల్లి మంజుల దేవి ఏడాది కార్యక్రమాలు నిర్వహించారు. వేల్పూర్ లోని పెద్ద వాగులో పుణ్య స్నానం చేసి, వేద పండితులతో తల్లి మంజుల దేవి ఏడాది కార్యక్రమాలను నిర్వహించి, ఘన నివాళులర్పించి, తల్లితండ్రులకు నమస్కరించి, ఆశీర్వాదం పొందారు. తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు, సాధ్యమైనంత వరకు బాల్కొండ నియోజకవర్గ ప్రజల కోసం, అన్ని వర్గాల ప్రజల కోసం, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. బాల్కొండ నియోజకవర్గ ప్రజలు సైతం తనను ఆశీర్వదించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి సహకరించకుంటే తెలంగాణ ఉద్యమ మాదిరిగానే ఉద్యమాలను రైతుల, ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాలు కొనసాగిస్తూ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.





# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించిన బాల్కొండ ఎమ్మెల్యే



**అక్షర విజేత, ఆర్మూర్ :**
నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలో గల బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రదాత కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించి, కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన వెంట కమ్మర్పల్లి మండల, ఆయా గ్రామాల బి. ఆర్ .ఎస్. తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బూతులను పర్యవేక్షించిన అధికారులు



**అక్షర విజేత, మోర్తాడ్ :**
రాష్ట్ర, జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు మోర్తాడ్ మండలంలోని 10 గ్రామపంచాయతీలలో, బాల్కొండ మండలంలోని 10 గ్రామపంచాయతీలలో, మోర్తాడ్, బాల్కొండ మండలాల తాసిల్దారులు ఎన్. సత్యనారాయణ, ఆడెపు శ్రీధర్, ఆయా మండలాల ఎంపీడీవోలు తిరుమల, విజయ భాస్కర్ రెడ్డి, ఎం.పీ. ఓలు, శ్రీధర్, గంగమోహన్, మండల పంచాయతీ అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో, మండల కేంద్రాల్లో తుది ఓటర్ల జాబితాను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్లను అధికారులు పర్యటించి, సందర్శించి, పర్యవేక్షించారు. పోలింగ్ బూత్లలో గతంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు ఉన్నాయా, మరి ఏమైనా సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందా అనే వాటిపై పరిశీలించి నివేదికను రూపొందించి జిల్లా కలెక్టర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి రమణ, నిశాంత్, జి. పి.కార్యదర్శులు, కారో బార్లు, తదితరులు పాల్గొన్నారు.

### అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో 500సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అక్షర విజేత అయిజ:**
అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ప్రతి రేషన్ కార్డు ఉన్న మహిళకు ప్రతి గ్యాస్ సిలిండర్ పై 500సబ్సిడీ రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఇట్టి పథకంలో భాగంగా అయిజ మున్సిపాలిటీ నందు 19వ వార్డు 11వ వార్డు నందు గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులకు ప్రోసిడింగ్లు అందజేసారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి అయిజ పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ మధు కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న అయిజ పట్టణ బీ.సీ సెల్ అధ్యక్షులు ఉప్పరి బసవరాజు ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి బీ.సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు మైనార్టీ సెల్ అధ్యక్షుడు శాలి ఫైల్ మాన్ తెలుగు బీసన్న భీమన్న తెలుగు రాముడు చిన్న కృష్ణ భీమయ్య చారి తాయప్ప మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.





## బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రమాద బీమా చెక్కులు అందజేత

# - మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** మర్కూక్ మండలం వరదరాజ్ పూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం గొడుగు ఆంజనేయులు, వల్లపు రాజు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు.వీరి ఇరువురికి బిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉన్నందున గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పథకం వర్తించడంతో మాజీ ఎఫ్ డి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సహకారంతో ఇరువురి బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ తరపున ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున 4 లక్షల రూపాయల చెక్కులను మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. అనంతరం వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు అయ్యాయి అని అన్నారు. ఈ పథకాలలో ఎవరి హస్తం లేకుండా నేరుగా బాధితుల ఖాతాలోకి డబ్బులు జమకూర్చడం సంతోషకరమని అన్నారు. కార్యకర్తల గురించి ఆలోచించే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని,బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ముందు చూపుతూనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మండల నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్,,మర్కూక్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్,మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్,మాజీ ఎంపిటిసి తుమ్మల లక్ష్మీనర్సమ్మ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,బిఆర్ ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి,అంతని నర్సింలు,సంతోష్ యాదవ్,మహేష్ నాగేష్,కృష్ణ,రాజు,గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలోని ఆశా కొత్తూరు గ్రామంలో పలు బాధిత కుటుంబాలను మంగళవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఆశ కొత్తూర్ గ్రామానికి చెందిన పత్రి రాజేశ్వర్ అనారోగ్యంతో మృతి చెందారు, అదే గ్రామానికి చెందిన గంగారం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన పెద్ద నిఖిల్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన పాలెపు లింగన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతి చెందిన పలు బాధిత కుటుంబాలను సందర్శించి, పరామర్శించి బాధిత కుటుంబాలకు మనో ధైర్యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర గ్రామర్ హై స్కూల్ విద్యార్థుల బతుకమ్మ సంబరాలు.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శాస్త్ర గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు మంగళవారం వైష్ణవి ఫంక్షన్ హాల్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాలల యజమాన్యం నాయిని రజిని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు నిలయమైన గౌరీ దేవికి ప్రతీకగా పూల ప్రకృతి పండుగను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు సూర్య మాట్లాడుతూ పండుగల యొక్క విశిష్టతను, సంప్రదాయాలను విద్యార్థులకు వివరించేందుకే మా పాఠశాలలో ఇలాంటి సాంస్కృతిక సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇందిరా, వినోద, శ్రీలత, ఇతర ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో "స్వచ్ఛత హి సేవా" అవగాహన కార్యక్రమం శ్రమదానం

# ముందస్తు గాంధీ జయంతి వేడుకలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

. . . సత్యం, శాంతి, ప్రేమలకు చిహ్నంగా నిలిచిన గాంధీజీని ప్రతి ఒక్కరూ స్మరించుకోవలి. . . పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవాలి

. . . స్వచ్ఛత హి సేవా" అవగాహన కార్యక్రమంలో జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్

నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో సీబీసీ , నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో "స్వచ్ఛత హి సేవా" అవగాహన కార్యక్రమం శ్రమదానంతో పాటు ముందస్తు గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ సంయుక్తంగా మాట్లాడుతూ సత్యం, శాంతి, ప్రేమలకు చిహ్నంగా నిలిచిన గాంధీజీని ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. మహాత్ముల జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యతగా పేర్కొన్నారు. 'స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో ఈ ఏడాది "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం, మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం, స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవలన్నారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో యువతి, యువకులు చురుగ్గా పాల్గొని ప్రతి ఒక్కరికి స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు తడి చెత్త పొడి చెత్తను ఇలా వేరు చేయాలని అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిబిసి ఎఫ్ పీఏ రషిద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్ సిసి అధికారులు, ఎన్ఎస్ఎస్ వాలింటర్లు, తదితరులు పాల్గొన్నారు.





## విజ్ఞాన జ్యోతి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**అక్షర విజేత మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన కమ్మర్ పెల్లి పట్టణ కేంద్రంలో గల విజ్ఞాన జ్యోతి స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయ బృందం, ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ వేడుకలను మంగళవారం రోజునఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయక బృందం సభ్యులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మలను విద్యార్థినులు నెత్తి మీద పెట్టుకొని, తెలంగాణ ఆటపాటలతో, తెలంగాణ కోలాటాలతో కమ్మర్ పెల్లి పట్టణ కేంద్రంలో గల ప్రధాన విధిలో కూడా బతుకమ్మలను శోభయాత్రగా చెరువు వద్దకు తీసుకువెళ్లి, బతుకమ్మలను చెరువులో నిమజ్జనం గావించారు. కమ్మర్పల్లి లో గల విజ్ఞాన జ్యోతి స్కూల్ విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయుల బృందం బతుకమ్మ వేడుకలు అంబరాలంటాయి. గ్రామస్తులను, విద్యార్థిని, విద్యార్థుల ,తల్లిదండ్రులను విజ్ఞాన స్కూల్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు సౌమ్య, ఉపాధ్యాయ బృందం, మహిళ ఉపాధ్యాయుల బృంద సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## రక్త దానాలు చేయండి ప్రాణదాతలుగా పేరు

# ప్రతిష్టలు పొందండి





**అక్షర విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున జాతీయ చైర్మన్ డాక్టర్, కొప్పుల విజయకుమార్ ఆదేశాల మేరకు జాతీయ రక్త దినోత్సవ పురస్కరించుకొని ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం అనంతరం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించి, రక్తదానం అందించడం జరిగింది. రక్తదాన కార్యక్రమం అనంతరం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, తెలంగాణ రాష్ట్ర ఫ్యామిలీ డిస్ప్యూటివ్ సెల్ చైర్మన్ మెల్ల రాజా గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బట్టి దత్తాత్రి గౌడ్, జిల్లా అధ్యక్షులు కొప్పు రాజేందర్, జిల్లా కార్యదర్శి సూరి బిరియాల ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ నవీన్ లు మాట్లాడుతూ, రక్తదానం చేయండి ప్రాణదాతలుగా మారండి, రక్తదానం చేయడం ద్వారా ఒక నిండు ప్రాణాల్ని నిలబట్టే వాళ్ళు అవుతారని, ఆపదలో ఆదుకొని ప్రతి ఒక్కరు దేవునితో సమానంగా రక్తదానం రక్తదానం చేసి ఆదర్శంగా నిలువాలన్నారు. రక్తదాన అవశ్యకతపై సో సాల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ అధ్యక్ష ,కార్యవర్గ సభ్యులు, సభ్యులు ప్రతి ఒక్కరు రక్తదానంపై ఇతరులకు చెప్పడమే కాకుండా, రక్తదానాలపై అవగాహన సదస్సులు నిర్వహించి, రక్త దానాలు చేసేలా కృషి చేస్తామన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో నడుద్దాం



**అక్షరవిజేత, ఏర్గట్ల :** మహాత్మ జ్యోతిరావు పూలే ఏర్పాటు చేసిన సత్యశోధకు సమాజ్ నేటికీ 152 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా మోర్తాడ్ మండల కేంద్రంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) ఏర్గట్ల మోర్తాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో కుల నిర్మూలన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) కమ్మర్ పల్లి మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షత వాయించగా ముఖ్య వక్తగా సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ నాయకులు జి.కిషన్ హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి పూలే భాయ్ ఈ సమాజ మార్పు కొరకు కులాలు లేని నవ సమాజం కొరకు అంతరాలు లేని వ్యవస్థ కోసం పోరాడాలని అన్నారు. అగ్రవర్ణాలకు ఎదురుగా నిలబడి మతోన్మాదులను ఎదిరించి అందరికీ విద్య అవసరమని వారి జీవన విధానంలో మార్పు కోసం అందరికీ చదువు ఉండాలని ఆలోచన చేశారని వారు అన్నారు, దేవుడు పేరుతో మతాల పేరుతో కులాల పేరుతో ప్రజల పైన అసమానతలు అంటరానితనాన్ని అమలుపరిచే బ్రాహ్మణ వ్యవస్థను ఆయన ప్రశ్నించారు, కులం తర వివాహాలు జరగాలని, కులం కుళ్ళు నశించాలని సత్యశోధకు వ్యవస్థను ఏర్పాటు చేసి కులం అంటే కుళ్ళు రా మతం అంటే మత్తుర కులమతాల ఎత్తులో దోపిడీల చిత్తు రా అనే విధంగా నినాదించారని మారుతున్న కాలంతో పాటు మనం కూడా మారాలి లేకపోతే అన్ని రంగాల్లో వెనుక పాటుపడతాం విద్య వైజ్ఞానిక రంగంలో వెనుకబడతాం అందరం లో ఉండిపోయాం ఆనాడే మహాత్మ జ్యోతిరావు పూలే చెప్పారు. ఇకనైనా మనం మారాలి ఆలోచించాలి మహాత్మ పూలే ఆచరణ మనం అనుసరించాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.. సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కమ్మర్ పల్లి మండల కార్యదర్శి అశోక్, డోన్ పాల్ మాజీ సర్పంచ్ గంగపోసాని, గంగాధర్, గైన లక్ష్మి, జమున, నాగమణి, తెలుగు లింబాయి, సురేష్ ,సత్తెమ్మ, భూమగంగు, తదితరులు పాల్గొన్నారు.

## అతి వేగం ప్రమాదాలకు కారణం. రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యచరణ. గత రాత్రి మేకల గండి, గుడిహత్నూర్ వద్ద జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్.





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు గత రాత్రి జాతీయ రహదారిపై గుడిహత్నూర్ మండలంలోని మేకల గండి వద్ద జరిగిన ప్రమాద స్థలాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు వాహనదారులు జాతీయ రహదారిపై అతివేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు సూచిక బోర్డులు రంబుల్ ట్రిప్స్ మరిన్ని ప్రమాద బోర్డులు ఎల్లో బ్లీంకింగ్ లైట్స్ వేగ నియంత్రణ బోర్డులు ఉన్న ప్రదేశాలలో వాహన వేగాన్ని నియంత్రించాలని జాతీయ రహదారిపై ఉన్న నిబంధనలు పాటించాలని సూచించారు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నియంత్రణ మార్గాలను అన్వేషించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు ప్రమాదాల నివారణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు జిగ్ జాగ్ పద్ధతులను సాయంత్రం సమయాలలో వాహన తనిఖీలను నిర్వహిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డిఎస్పి సిహెచ్ నాగేందర్ ఇంద్రవెల్లి ఎస్ఐ డి సునీల్ ఎన్ హెచ్ ఎ ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలి

## కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి వీ.సీ ద్వారా సమీక్ష






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3 వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్దీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి సమీక్ష జరిపారు. డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8 వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9 న స్క్రూటినీ జరిపి, 10 వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ/జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలన్నారు. కాగా, సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరిని కూడా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పైలెట్ సర్వే పూర్తయిన మీదట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ సర్వే ప్రక్రియను తీరును పరిశీలించేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ చొప్పున రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలలో పర్యటిస్తారని అన్నారు. కాగా, భూముల క్రమబద్దీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను ఒకటిరెండు రోజుల్లోనే పంపిస్తామని, ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ఈ నెల 15 వ తేదీ నాటికి ప్రతి మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని తప్పనిసరి ప్రారంభించాలని, ధాన్యం దిగుబడులను అనుసరిస్తూ అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ వర్తింపజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలోనూ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభ బ్లూమ్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు.

**అక్షరవిజేత కోదాడ.**
కోదాడ పట్టణంలోని నయా నగర్ లో గల ప్రతిభ బ్లూమ్స్ ఎన్నోవేటివ్ హైస్కూల్లో ఈరోజు బతుకమ్మ వేడుకలను స్కూల్ డైరెక్టర్ ఎండి షేర్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .స్కూల్ ప్రాంగణంలో రంగు రంగుల పూలతో బతుకమ్మలను ఏర్పాటు చేయించి స్కూల్ ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మా ఊరు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వప్న , జ్యోతి ,మహేశ్వరి ,లక్ష్మి, వినీల, ఉమారాణి ,చైతన్య, విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మైనంపల్లి హనుమంతరావు మిమ్మల్ని చూసి ఊసరవెలి కూడా సిగ్గు పడుతుంది : మర్కుక్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డిలి

**అక్షర విజేత గజ్వేల్ :**
-మంగళవారం గజ్వేల్ నియోజకవర్గంలో మీరు చేస్తున్న పరామర్శ యాత్రలు అన్ని రాజకీయ యాత్రలు తప్ప వాటితో ఒరిగేదేం లేదు మీరు ఎవరి మెప్పు కోసం ఈ యాత్రలు చేస్తుర్రో మా గజ్వేల్ నియజకవర్గ ప్రజలందరికి తెలుసు మీ ఊక దంపుడు ఉపన్యాసలకు ఇక్కడ ఎవ్వరు భయపడరు గుర్తుంచుకోండి. మీ రాజకీయ జీవితం మొత్తం ఏ పార్టీలో ఉంటే వారి మెప్పు కోసం ఏదైనా మాట్లాడుతారు అన్న విషయం ప్రజానీకానికి అందరికి తెలుసు.. మీ చేత రెచ్చగొట్టే ప్రసంగాలు చేయించిన నాయకులు అందరు మల్లన్న సాగర్ భూసేకరణ అప్పుడు బిఆర్ఎస్ లో ఉన్నావారే మీ లెక్క కావున ప్రజాలందరికి తెలుసు మీ ఈ యాత్రలు అన్ని రేవంత్ రెడ్డి ప్రసన్నం కోసం అని తెలుసు ఇటువంటి చిల్లర యాత్రలు చేసి మీ స్థాయిని తగ్గించుకోకండి... ఇక్కడ వుంది తెగువగళ్ల కేసీఆర్ అభిమానులు ఎవ్వరు ఉకాదంపుడు ప్రసంగాలకు ఎవ్వరు భయపడరు గుర్తుంచుకోండి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ కృష్ణ యాదవ్, మ్యకల కనకయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ అచ్చ గారి భాస్కర్,యావగారి సంతోష్ రెడ్డి,సంతోష్ యాదవ్,తదితరులున్నారు.ం



## ప్రపంచ వయో వృద్దుల దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ప్రపంచ వయో వృద్దుల దినోత్సవమును పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయంలో వేడుకలను నిర్వహించారు. జిల్లా స్థాయి సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, వృద్దాశ్రమాల నిర్వాహకులు , సమగ్ర శిశు పథక అభివృద్ధి అధికారిణి గల ఆద్వర్యంలో వృద్దాశ్రమాలలోని వయో వృద్దులకు వినోద కార్యకలాపాలు, ఆటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించి గెలుపొందిన వయో వృద్దులకు బహుమతులను అందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సహకారంతో ఆరోగ్య శిభిరాలను ఏర్పాటు సి వారికి అవసరమగు మందులను ఉచితముగా పంపిణీ చేశారు. మోపాల్, కేష్ పల్లి గ్రామాలలో వయో వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కై సూచనలు తల్లిదండ్రుల వయో వృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం పై అవగాహన కార్యక్రమములు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ప్రతి అంగన్ వాడి కేంద్రములలో దాదాపు మూడు తరాల వయో వృద్దులు మరియు పిల్లలతో "గ్రాండ్ పేరెంట్స్ డే" కార్యక్రమము నిర్వహించి వారిని సన్మానించడమైనది. ఈ వారోత్సవాలలో పాత కలెక్టర్ కార్యాలయము నుండి రాజీవ్ గాంధీ ఆడిటోరియం, తిలక్ గార్డెన్ వరకు వివిధ పాటశాలల విద్యార్థులతో, వయో వృద్దులతో అవగాహణ ర్యాలీని గౌరవనీయులు శ్రీమతి సునీతా కుంచాల, జిల్లా జడ్జ్/ చైర్మన్ జండా ఊపి ప్రారంభించారు. తదుపరి న్యూ అంబేద్కర్ భవన్ నందు జిల్లా స్థాయి ప్రపంచ వయో వృద్దుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్ , మహిళా కమిషన్ మెంబర్ , జిల్లా సంక్షేమ అదికారిణి ఎస్.కే. రసూల్ బీ , సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు/ అసోసియేషన్స్/ ఫోరమ్స్/ క్లబ్స్/ సొసైటీల యొక్క ప్రతినిధులు బి. ఆంజనేయులు , టి. రాం మోహన్ , యం. రాజేశ్వర్ , దారం గంగాధర్ , టి. అశోక్ , నారాయణ రెడ్డి , యం. రవీందర్ , చిటుకుల భూమయ్య , ఆడెపు మనోహర్ , మురహరి , ఫయజుద్దిన్ , నారాయణ వర్మ , రాజ గౌడ్ , పల్లెపు సత్యనారాయణ , లాలన వృద్దాశ్రమ నిర్వాహకురాలు సునీతా , బంగారు సాయిలు , వయో వృద్దులు , కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మైనంపల్లి హనుమంతరావు మిమ్మల్ని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది

### - మర్కుక్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డిలి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
మంగళవారం గజ్వేల్ నిఘనంగా నారాయణ పాఠశాలలో బతుకమ్మ సంబరాలుఅక్షర ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులతో సాంప్రదాయమైన దుస్తులతో విచ్చేసి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మను తయారు చేశారు. దాని ప్రత్యేకతను పాఠశాల ప్రిన్సిపాల్ రజనికుమార్ విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకలకు తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, నిజామాబాద్ జోన్ ఏజీఎం శివాజిలు ముఖ్య అతిథిలుగా విచ్చేసి బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు చక్కగా వివరించారని తెలిపారు. నారాయణ పాఠశాలలో చదువుతో పాటు సాంప్రదాయాలకు కూడా విలువలను ఇచ్చే విధంగా బోధింపబడుతున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాలలో పాఠశాల జోన్ కోఆర్డినేటర్ నరేష్, కల్పన, అజిమా, డీన్ ఈశ్వర్, శైలజ, స్రవంతి, ఏవో నవీన్, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ రాష్ట్రంలో బీజేపీ రైతు రుణాలు మాఫీ చేసింది కేఎల్ఆర్

**అక్షర విజేత మహేశ్వరం**
కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీల్లో ఒక సంక్షేమ పథకమైనా... బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు చేసిందా అని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,ప్రశ్నించారు.



ఏకకాలంలో రూ.2లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి,కి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో దొంగ దీక్షలకు బీజేపీ నేతలు దిగితే.. హైడ్రా పేరుతో డ్రామారావు హైడ్రామా చేస్తున్నారని కేఎల్ఆర్ మండిపడ్డారు.ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ దేనన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా రెండు పార్టీలకు సిగ్గు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన చేస్తుంటే గజినీ అయితే... ప్రభుత్వ సంస్థలను తెగనమ్ముతూ కార్పొరేట్ పాలన చేస్తున్న మోడీ ఏమవుతారో చెప్పాలని కేంద్రమంత్రులు, రాష్ట్ర నాయకత్వాన్ని లక్ష్మారెడ్డి, ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల మెప్పుకోసమే బీజేపీ, బీఆర్ఎస్, కలిసి నాటకం ఆడుతున్నాయన్నారు కేఎల్ఆర్.

## సభాస్థలిని పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమింపబడిన తర్వాత మొదటిసారి నిజామాబాద్ జిల్లాకు వస్తున్న సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ అక్టోబర్ 4న ఘనంగా స్వాగత ర్యాలీ ,పాత కలెక్టర్ గ్రౌండ్ లో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎసిపి రాజ వెంకట్ రెడ్డి తో కలిసి సభస్థలిని పరిశీలించారు. వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దయాకర్ గౌడ్ , జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణు రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలికి రావడానికి మార్గాన్ని సభకు వచ్చిన ముఖ్య అతిథులు తమ వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ స్థలాన్ని, వచ్చినా కార్యకర్తలు , ప్రజలు కూర్చోవడానికి మరియు వారి వాహనాలకు స్థలాన్ని పరిశీలించారు.

## ఘనంగా నారాయణ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులతో సాంప్రదాయమైన దుస్తులతో విచ్చేసి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మను తయారు చేశారు. దాని ప్రత్యేకతను పాఠశాల ప్రిన్సిపాల్ రజనికుమార్ విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకలకు తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, నిజామాబాద్ జోన్ ఏజీఎం శివాజిలు ముఖ్య అతిథిలుగా విచ్చేసి బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు చక్కగా వివరించారని తెలిపారు. నారాయణ పాఠశాలలో చదువుతో పాటు సాంప్రదాయాలకు కూడా విలువలను ఇచ్చే విధంగా బోధింపబడుతున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాలలో పాఠశాల జోన్ కోఆర్డినేటర్ నరేష్, కల్పన, అజిమా, డీన్ ఈశ్వర్, శైలజ, స్రవంతి, ఏవో నవీన్, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## దేవిమాత మండపాలకు పట్టుచీరాల పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ధన్ పాల్ లక్ష్మీబాయ్ , విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్వాడి గల్లీ డీఎస్ఎన్ కార్యాలయంలో నిర్వహించిన పట్టుచీరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే, ధన్ పాల్ లక్ష్మీ బాయ్ ,విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలోని దాదాపు 250 మండపాలకు పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత 11 ఏళ్ల నుండి తన ట్రస్ట్ ద్వారా ఈ సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు,హిందూ ధర్మంలో శరన్నవరాత్రి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని,ఈ పండుగ దుర్గాదేవికి అంకితం చేయబడిందని హిందూ బంధువులు అంత ఐక్యతతో,భక్తి శ్రద్ధలతో నిర్వహించే దేవి నవరాత్రులకు తమ వంతు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.హిందూ ధర్మరక్షణకు, హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించే ప్రతి కార్యానికి తన ట్రస్ట్ ద్వారా సేవాలాందించడానికి ముందుంటమన్నారు,అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్లే అని రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతన్నలు సకాలంలో వర్షాలు కురిసి అధిక పంటలు పండించి సుభిక్షంగా ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో ధన్ పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్త ట్రస్ట్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి :ఎమ్మెల్యే





**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**
జోగులాంబ గద్వాల జిల్లా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికీ ఎప్పుడు చర్యలు తీసుకోవాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మిషన్ భగీరథ అధికారులకు సూచించారు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన మిషన్ భగీరథ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు కొన్ని రోజుల నుండి గట్టు మండలంలోని పలు గ్రామాలలో ప్రజలకు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిషన్ భగీరథ ద్వారా నీటి ప్రెజర్ ఎక్కువ కావడంతో సరైన నీటి సౌకర్యం అందగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఈ సమస్యలపై దృష్టి సాధించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.మిగతా ప్రాంతాల్లో ఎప్పటికీ అప్పుడు పర్యవేక్షణ చేపట్టాలన్నారు.అనంతరం గద్వాల మిషన్ భగీరథ నూతన ఎ.స్.ఈ గా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ ఎమ్మెల్యే ను శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. మిషన్ భగీరథ అధికారులు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే చెప్పిన మాట ప్రకారం రెండు మూడు రోజుల్లో మరమ్మత్తులను పూర్తి చేసి కొత్త మోటర్ ను ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ మిషన్ భగీరథ ఈఈలు పరమేశ్వర్ శ్రీధర్ రెడ్డి డి.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం జిల్లా ఎస్పీ టి శ్రీనివాస్ రావు

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మహిళలు యువతులు బాలికలు ఆకతాయిల వలన గానీ మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు మంగళవారం తెలిపారు జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ.టీమ్స్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు.విద్యార్థినులు మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు కళాశాల పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ లకు గురైనా మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబరు మాసంలో 93హాట్స్పాట్స్ ను సందర్శించడం జరిగిందనీ పిర్యాదులు 02రాగా 2ఎఫ్ఐ ఆర్ లు 10రెడ్ హ్యాండెడ్ కేసులు10 పెట్టి కేసు లు 12కౌన్సిలింగ్ లు చేసి 5అవగహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని వాటిలో ఫొటోలు వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు షి టీం 8712670312ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని



సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు విద్యార్థినులు మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు జిల్లాలో కళా బృందాల ద్వారా కూడా షి టీం అవగాహన సదస్సులు గ్రామాలలో నిర్వహించి చైతన్యం చెయ్యడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు తెలిపారు.

# నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు



**అక్షర విజేత గద్వాల టౌన్:**
జోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు మంగళవారం నాడు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు డిజిటల్ క్రాప్ట్ సర్వే గ్రామ స్థాయిలో సహాయకులను ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులకు విన్నవించిన ఫలితం లేదన్నారు సర్వే కొరకు ఒత్తిడి తీసుకొస్తునందుకు నిరసనగా రాష్ట్ర వ్యవసయ విస్తరణ అధికారుల రాష్ట్ర వ్యవసాయ శాఖ జేఏసీ ఐకాస పిలుపు మేరకు మంగళవారం మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో రైతు వేదిక ముందు నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు అలాగే జోగులాంబ గద్వాల్ జిల్లాలో అన్ని మండలాల్లో కూడా ఈ విధంగా నిరసన లో పాల్గొన్నారు జిల్లా ఏఈఓ సంఘం అధ్యక్షులు లోకరాజు అన్నారు.

## శాసనసభ్యులు బాలు నాయక్ వకలిసిన ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్....



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
ఢిల్లీ యూనివ్సిటీ స్టూడెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి నాయకత్వంలో ప్రచారం ముగించుకొని హైదరాబాద్ లోని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన పూల మొక్క బహుకరించిన ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఢిల్లీ యూనివ్సిటీ ఎన్నికల ప్రచార కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ప్రాంతం నుండి వెళ్ళి ఢిల్లీ యూనివర్సిటీ ఎన్నికలలో ప్రకారం చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగటి హరీష్, పంబాల పర్వతాలు, కుంభం రామకృష్ణ గౌడ్, నీలం ఆంజనేయులు యాదవ్, ఈద నాగరాజు పాల్గొన్నారు.

## గద్వాల ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో జర్నలిస్ట్ బిజ్వారం ఎస్.తిరుమలేష్ సతీమణి ఎస్.సునీత నీ పరామర్శించిన



**అక్షర విజేత గట్టు:**
గట్టు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ మిత్రబృందం జోగులాంబ గద్వాల జిల్లా మంగళవారం నాడు గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ సామాజిక కార్యకర్త ఎస్.తిరుమలేష్ సతీమణి ఎస్.సునీత మరియు వారి కూతురు ఎస్.స్వేచ్ఛ గత పది రోజుల క్రితం నుండి తీవ్ర జ్వరంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బలిగేర ఏసన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అయిజ ఆంజనేయులు మాదిగ మాజీ ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్ వారి మిత్రబృందం ఏరియా ఆసుపత్రికి చేరుకొని జర్నలిస్ట్ ఎస్.తిరుమలేష్ సతీమణి ఎస్.సునీత ను పరామర్శించారు త్వరగా సునీత పూర్తిగా ఆరోగ్యంగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు ఈ సందర్భంలో విద్యార్థి సంఘం నాయకుడు గంజిపేట వంశీ బలిగేర ఆనంద్ మాచర్ల కువేష్ విజయ్ కుమార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

- చట్టపరమైన నిబంధనలతోనే హైడ్రా పనిచేస్తుంది
- అక్టోబర్4 వ తేదీన నిజామాబాద్ కు మహేష్ కుమార్ గౌడ్ రాక
- మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
పదేళ్ళు అధికారంలో ఉండి ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని విమర్శించడం విడ్డూరంగా ఉందని ,బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, రుణమాఫీ విషయంలో గానీ హైడ్రా విషయంలో గానీ ప్రజలను తక్కువదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులకు ఒక లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయలేని బిఆర్ఎస్ పార్టీ ఈరోజు ప్రజలకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని కేవలం బ్యాంకుల్లో వివరాలు తప్పుగా ఉన్న వారికి మాత్రమే కాలేదని బిఆర్ఎస్ తీసుకు వచ్చిన ధరణిలో లోపాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని వాటన్నింటినీ కూడా కాంగ్రెస్ పార్టీ పరిష్కరించే విధంగా అన్ని బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చిందని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రజల కోసం చేసింది ఏమీ లేదని చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ చేయలేదని వారి హయంలో నూతనంగా ఒక మెడికల్ కాలేజీని కూడా నిర్మించలేదని రైతులకు రుణమాఫీ చేయలేదని ఆయన అన్నారు. అదేవిధంగా హైడ్రా విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కానీ హైడ్రా చట్టపరమైన నిబంధనలకు లోబడే పనిచేస్తుందని మూసి పరివాహక ప్రాంతంలోని ఏ ఒక్క పేద ప్రజల ఇంటిపై హైడ్రా ఇప్పటివరకు వెళ్లలేదని కేవలం ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారి నుండి ప్రభుత్వ స్థలాలను కాపాడటమే లక్ష్యంగా హైడ్రా పని చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని మాట్లాడుతున్నారని కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా గాని, 500లకే గ్యాస్ సిలిండర్ గాని, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంచడం గాని హామీలను నెరవేర్చిందని ,కానీ వారు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు చేయని బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమని ,ఇకపై బీజేపీ నాయకులు మాట్లాడే ముందు వారు ఇచ్చిన హామీలను గుర్తుంచుకొని ప్రజలకు అవి చేసిన తర్వాతే కాంగ్రెస్పై మాట్లాడాలని సుదర్శన్ రెడ్డి బిజెపి నాయకులకు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా నిజామాబాద్ కు చెందిన మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు ఈ నెల 4 వ తేదీన నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా పాత కలెక్టర్ గ్రౌండ్ లో నిర్వహించే బారి బహిరంగ సభలో అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బీన్ హంధాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశవేణు, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పగంగారెడ్డి, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణు రాజ్ ,జిల్లా సేవదళ్ అధ్యక్షులు సంతోష్ ,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,వేణు గోపాల్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేరి

# నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడండి

**- జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ ఎడ్ల అశోక్ రెడ్డి**





**అక్షర విజేత నేలకొండపల్లి**
పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా నేలకొండపల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్ పాల్గొన్నారు శక్తి కేంద్ర ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర నాయకులు అశోక్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో ప్రతి పోలింగ్ బూతులో 200 సాధారణ సభ్యత్వాలు చేయాలని ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ దేశ రక్షణలో దేశాభివృద్ధిలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి కృషిని వివరిస్తూ అందర్నీ భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా పనిచేయాలని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మీరంతా ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిజిల్లా సభ్యత్వ కన్వీనర్ శ్యామ్ రాథోడ్ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షరీపుద్దీన్ గోవిందరావు సతీష్ నరేష్ గోపి మరి కొంతమంది భారతీయ జనతా పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు

## నూతన బాధ్యతలు చేపట్టిన కేటీదొడ్డి మండల

# ఎంఈవో వెంకటేశ్వర రావుకు శుభాకాంక్షలు





**అక్షర విజేత కేటిదొడ్డి:**
జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండల యువ నాయకుడు గాజుల కృష్ణరెడ్డి కొమ్ము అశోక్ రెడ్డి కొండాపురం గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల కేంద్రం లో నూతన బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ వెంకటేశ్వరరావు ని శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా యువ నాయకులు గాజుల కృష్ణరెడ్డి కొండాపురం కేటిదొడ్డి మండలంలోని ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా మరియు నాణ్యమైన విద్య అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి నెలలో రెండుసార్లు ప్రవేట్ పాఠశాలలను సందర్శించి మాలిక వసతులు టాయిలెట్స్ బాత్రూమ్ మరియు విద్యార్థుల పర్యవేక్షణ నాణ్యమైన విద్యా అందే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు అదేవిధంగా ప్రైవేట్ స్కూల్స్ నడుపుతున్న బస్సులలో సీసీ కెమెరాలు క్లీనర్స్ మరియు జిపిఎస్ ట్యాగ్ మరియు బస్సుల ఫిట్నెస్ ఉండే విధంగా మరియు ఈ మధ్య కాలంలో స్కూల్ పిల్లలు బస్సులు చాలా చోట్ల ప్రమాదాలకు గురి అవుతున్న సందర్భంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి అని కోరారు.

# శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**అక్షరవిజేత,పాపన్నపేట**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండగ బతుకమ్మ అని, పూలనే దేవునిగా పూజించి, అత్యంత భక్తిశ్రద్ధలతో పర్వదినాన్ని జరుపుకుంటారని పాపన్నపేట శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించారు .విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అమర్చి, సంప్రదాయ దుస్తులు తో బతుకమ్మ ఆడారు. మరికొందరు దాండియా పాటలతో కోలాటం ఆడుతూ సందడి చేశారు. దీనితో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. అనంతరం బతుకమ్మల ను నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు వసుంధర, ఇందిర, అనురాధ,సునీత, ప్రియాంక,స్రవంతి,నిర్మల, సుజాత, వనజ,శ్వేత,రేణుక, విజయ, పల్లవి, మంజుల, వసంత,దుర్గేశ్వరి,శ్వేత, రవి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి కొండా సురేఖ పై అసభ్యంగా

# పోస్టులు పెట్టినవారిని కఠినంగా శిక్షించాలి

**అక్షరవిజేత,పాపన్నపేట**

సోషల్ మీడియాలో మంత్రి కొండా సురేఖ పై అసభ్యంగా వికృత చేష్టలతో ఆమెను ఇబ్బంది పెట్టినటువంటి వారిని తక్షణమే గుర్తించి అరెస్టు చేసి కఠినచర్యలు తీసుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏది ఏమైనప్పటికీ సురేఖ కు కలిగిన అసౌకర్యానికిమేమంతా చింతిస్తున్నామన్నారు. సోషల్ మీడియా వేదికగా జరిగే ఈ వికృత చేష్టలను యావత్తు మెదక్ జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఖండిస్తున్నారన్నారు. మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత, వారి పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే ఏ ఒక్కరు కూడా సహించబోరని స్పష్టం చేశారు. ఈ విషయంలో టిఆర్ఎస్ అయినా బిఆర్ఎస్ అయినా ఎవరైనా సరే వ్యక్తిగతంగా ఉపేక్షించేది లేదన్నారు. కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా పోలీసులు ఎవరైతే సురేఖ పై అసభ్యకరంగా ట్రోల్ చేశారో వారిని తక్షణమే గుర్తించి, వారినీ అరెస్ట్ చేసి తగిన విధంగా బుద్ధి చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.



# మరణించిన మహిళా కానిస్టేబుల్ కుమారుడికి ఆర్థిక సహాయం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సమయంలో తంగళ్ళపల్లి వేదశ్రీ(డబ్ల్యూపిసి 901) అనే మహిళా కానిస్టేబుల్ మరణించడంతో ఆమె కుమారుడిని ఆదుకోవాలని ఉద్దేశంతో ఆమె కుమారుడు అకుల్ విద్యా రామన్ పేరుతో పోస్ట్ ఆఫీస్లో జమ చేసిన 2 లక్షల 34 వేలరూ ఎఫ్ డి బాండ్ ను బాండును వేదశ్రీ తల్లిదండ్రులు సుశీల,మురళి కు ఎస్సై నరేష్ సిబ్బంది మంగళవారం అందజేశారు. తోటి మహిళా కానిస్టేబుల్ వేదశ్రీ ద్విచక్ర వాహనం నుండి కిందపడి ప్రమాదంలో మరణించడంతో ఆమె కుమారుడికి తమ వంతు సహాయం చేయాలని ఆలోచనతో మల్యాల సర్కిల్ మల్యాల పెగడపల్లి కొడిమ్యాల పోలీస్ స్టేషన్ సిబ్బంది,వేదశ్రీ బ్యాచ్ మెంట్ జగిత్యాల జిల్లా మహిళా కానిస్టేబుళ్లు తమ వంతు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రుద్ర కృష్ణ కుమార్,హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి,అహమ్మద్ పాషా,భాస్కర్, నరేష్,మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి,లతా,వనిత, సంఘవి పాల్గొన్నారు.



# మహిళలు , చిన్నపిల్లల రక్షణే మా తొలి ప్రాధాన్యత

### - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఐపీఎస్

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు వీరితోపాటు ఉపాధి హామీ పనికి వెళ్లే మహిళలకు కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు అదేవిధంగా మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ నెలలో షీటీం ద్వారా 38 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్టు, 10 అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్ధిని, విద్యార్థులకు అవగాహన కల్పించామని మరియు నాలుగు కేసులలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు చిన్న పిల్లలు మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాస్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు జిల్లా వ్యాప్తంష రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని అసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564 కాగజ్ నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు బాధితులు ఎవరైనా షి టీం మరియు భరోసా సెంటర్ ను సంప్రదించినట్లయితే షీ టీం మరియు భరోసా సెంటర్ సభ్యులు మీ ఇంటికి వచ్చి మీకు తగు న్యాయ వైద్య మరియు ఇతర సేవా సహకారాలు అందించడం జరుగుతుందని తెలియజేశారు..



### జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్‌ని

## ఘనంగా సత్కరించిన మున్సిపల్ చైర్మన్



**అక్షర విజేత గద్వాల టౌన్:**

గద్వాల జిల్లా కేంద్రంలోని నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నీలి.శ్రీనివాసులు ఎనికైనా సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ స్వగృహం నందు వారిని మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గ్రంధాలయ చైర్మన్ కు బుద్ధుని విగ్రహాన్ని బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు అనంతరం మున్సిపల్ చైర్మన్ కేశవ్ ను నూతన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నీలి.శ్రీనివాసులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రీమన్నారాయణ మహేష్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్ రంజిత్ ఈశ్వర్ జనార్దన్ రెడ్డి క్రాంతి దౌలు వడ్డేకృష్ణ రాంచందర్ కృష్ణమూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించినఎస్సై నరేష్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల క్రాస్ రోడ్ సమీపంలో అక్టోబర్ 4 వ తేదీ శుక్రవారం ప్రారంభం కానున్న మల్యాల మండలం ప్రీమియర్ లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్ క్రీడా ప్రాంగణాన్ని స్థానిక ఎస్సై నరేష్ మంగళవారం సందర్శించి క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. 6 టీములు,6 ఫ్రాంచైజీలు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు కార్యక్రమంలో నల్లపు మల్లేశం, పృథ్వీరాజ్ ఫ్రాంచైజర్లు,తదితరులు ఉన్నారు.

### జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీనీ మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్





**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**

గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం మరియు ఎస్పీ కార్యాల యంలో నందు నూతన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నియామకమైన నీలి.శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి అధికార ప్రతినిధి షేక్షావలీ ఆచారి మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి అల్వాల రాజశేఖరరెడ్డి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ రామకృష్ణ ఆనంద్ గౌడ్ కుర్వ శ్రీనివాసులు ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి గోపాల్ వర్మ పెదొడ్డి రామకృష్ణ లక్ష్మణ్ రామచంద్ర,కొండపల్లి ఈశ్వర్ వీరన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గట్టు ఉన్నత పాఠశాలలో

# బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత గట్టు:**
జోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ సంబరాలను గట్టు ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు అంగ రంగ వైభవంగా బతుకమ్మ సంబరాల కార్యక్రమం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థునిలు ఉపాధ్యాయులు మరియు వారి బృందం పాల్గొనడం జరిగింది.

### కోశాధికారిగా గెలిచిన

# భూమ రెడ్డికి సన్మానం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**
మల్యాల మండల కేంద్రానికి చెందిన నేరెళ్ల భూమ రెడ్డి గత నెలలో నిర్వహించిన ఎన్నికల్లో జగిత్యాల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కోశాధికారిగా భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా మల్యాల రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు మరియు రెడ్డి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు ఎల్లాల జనార్ధన్ రెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### శివార్ వెంకటాపూర్ పాఠశాలలో

# ముందస్తు బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత గజ్వేల్**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగింది. తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ చరిత్రను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి, విద్యార్థులకు వివరిస్తూ పువ్వులతో పూజించేటువంటి పండుగ దేశంలో కేవలం ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నది. పండగ యొక్క ప్రధాన ఉద్దేశం ప్రకృతిని పరిరక్షిస్తే అది మనల్ని పరిరక్షిస్తుంది అని విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులకు బతుకమ్మ పండగ ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కొత్త నరేందర్ రెడ్డి, తుమ్మ కుమార్, సృజన, పద్మజా, మధు, ముత్తయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. నికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### ప్రేమ పేరుతో వేధిస్తున్నాడన్న నెపంతో వ్యక్తిపై

# హత్యయత్నం కేసులో ముగ్గురికి జైలు శిక్ష...

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
ఒక అమ్మాయిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని నెపంతో వ్యక్తిని హత్య చేయబోయిన కేసులో ముగ్గురు వ్యక్తులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 1000 ప్రతిఒక్కరికీ రూపాయల జరిమానా విధిస్తూ అసిఫాబాద్ జిల్లా అసిస్టెంట్ సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి తీర్పునిచ్చారు కౌటాల సిఐ ఎం రమేష్ తెలిపిన వివరాల ప్రకారంకౌటాల మండలంలోని గుండాయి పేట గ్రామానికి చెందిన ఎలుమూలె సాయిరాం అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఒక అమ్మాయిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడనిగుండాయి పేట గ్రామానికి చెందిన ఏ1) నాగపురి శంకర్ ఏ2) నాగపురి పంకజ్, ఏ3) నాగపురి సందీప్ అను ముగ్గురు వ్యక్తులు సాయిరాంని కొట్టి ఒక బావిలో పడేయడం జరిగింది సాయిరాం ఈత రావడంతో బ్రతికి వచ్చి వాళ్ళ ఇంట్లో వాళ్లకు విషయం చెప్పడంతో సాయిరాం తండ్రి ఎల్ములే గణపతి అనే వ్యక్తి తేది: 08.08.2023 న సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేయడంతో కౌటాల ఎస్సై మధుకర్ కేసు నమోదుచేసి పిపి ప్రసాద్ కోర్టులో సాక్షులను హాజరుపరచగా జడ్జ్ విచారణ జరిపి నేరం రుజువు కావడంతో సదరు వ్యక్తులపై అత్యాయత్నం కేసు కింద మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు తలా వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరిగింది. కేసులో



నిందితులకు శిక్ష పడేలా కృషిచేసిన ప్రస్తుత కౌటాల సిఐ ఎం రమేష్ కౌటాల ఎస్సై మధుకర్ మరియు కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ అభినందించారు

## ప్రభుత్వ వస్తువులకు రక్షణ కరువు


**- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్న మునిసిపల్ సిబ్బంది**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్న ఘటన ఆదిబట్ల మునిసిపల్ పరిధిలోని ఎం పి పటేల్ గూడ గ్రామంలోని వార్డ్ కార్యాలయంలో చోటు చేసుకుంది. వివరాలు లోకి వెళితే పటేల్ గూడ గ్రామంలోని వార్డ్ ఆఫీస్ లో పరిశుద్యానికి సంబందించిన బ్లీచింగ్ పౌడర్ బస్థాలను ఇష్టం వచ్చిన రీతిలో వాడుతున్నారు. ప్రజలు తీసుకెళ్లి నా, కుక్కలు పడుకున్న పట్టించు కునే నాథుడే కరువాయ్యడు. బ్లీచింగ్ పౌడర్ బస్తాలు, ఇతర సామాగ్రి బయటనే ఉంచడంతో రాత్రి వేళలో ప్రజలు ఎత్తుకేలుతున్నారు అనే అనుమానం కూడ ఉంది, సంబంధిత అధికారులు చొరవ తీసుకోని మెటీరియల్ పడవకుండ జాగ్రత్త లు తీసుకోవాలి అని గ్రామస్తులు వాపోతున్నారు.

## కృరా మృగానికి ఖఠిన శిక్ష విధించాలి

**- ఆసిఫాబాద్ నియోజక వర్గం బురుగుడ లో జరిగిన అత్యాచార ఘటన పై మంత్రి సీతక్క నీ కలిసిన అజ్మీరా శ్యామ్ నాయక్**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
మంగళవారం ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ సచివాలయంలో లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క కలసి రెండు రోజుల క్రితం ఆసిఫాబాద్ జిల్లా లో జరిగిన ఘటన పై మంత్రి సీతక్క నీ కలసి నిందితుడిని కటినంగా శిక్షించి ఇలాంటి దుర్ఘటనలు మళ్ళీ పునారవృతం కాకుండా చర్యలు తీసుకోవాలిఅని కోరారు అవేదన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క వెంటనే ఆ నిందితుడికి శిక్షపడే విధముగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో వారి వెంట స్థానికబి నాయకులు రాజేంద్ర ప్రసాద్వినోద్ కుమార్ విలాస్ శ్రీనివాస్ లింగమూర్తి బురుగుడా గ్రామస్థులు పాల్గోన్నారు

## కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్





**అక్షర విజేత గద్వాల టౌన్:**
గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాల యంలో నందు నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నియామకమైన నీలి.శ్రీనివాసులు జెడ్పి మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు అనంతరం నూతన గ్రంథాలయ చైర్మన్ నీలి.శ్రీనివాసులు ను సరిత తిరుపతయ్య దంపతులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి షేక్షావలీ ఆచారి మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి అల్వాల రాజశేఖరరెడ్డి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ రామ కృష్ణ ఆనంద్ గౌడ్ కుర్వ శ్రీనివాసులు ఆర్డీఎస్ మాజీ ఛైర్మన్ సీతారాంరెడ్డి గోపాల్ వర్మ పెదొడ్డి రామకృష్ణ లక్ష్మణ్ రామచంద్ర కొండపల్లి ఈశ్వర్ వీరన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండలో 5 కేజీల ఎండు గంజాయి స్వాధీనం



**అప్సర విజేత ముదిగొండ :-**
డిప్యూటీ కమీషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఖమ్మం జి.జనార్ధనరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధి కారి జి.నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ముదిగొండ ఇండస్ట్రియల్ ఏరియా లో నిర్వహించిన తనిఖీలలో ఒక వ్యక్తి నుండి సుమారు (5.100) కేజీల ఎండుగంజాయిని స్వాధీన పరుచుకొనుట జరిగినది. పట్టుబడిన వ్యక్తి పాలకుర్తి గ్రామం,పెద్దపల్లి, ప్రాంతానికి చెందినవారు. ఇతను ఎండు గంజాయిని ఆంధ్రప్రదేశ్ లోని చట్టి నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు తెలిసింది. పట్టుబడిన వ్యక్తి వివరాలు అడపా అరుణ్ కుమార్ గా గుర్తించినారు. ఇట్టి దాడులలో ఎక్సైజ్ అధికారులు కె.జగన్నాధరావు (ఎస్ హెచ్ ఓ), టీ.లత (పి మరియు ఈఎస్ఐ), మరియు సిబ్బంది పి.శ్రీనివాస్ (పి మరియు హెచ్ సీ), వెంకటేశ్వర్లు,లాలూ, రామారావు, హరీష్, బలరాం లు ఫాల్గొన్నారు.

అక్షర విజేత

STATE NEWS

బుధవారం 2 అక్టోబర్ 2024



## ఎమ్మెల్యేను సన్మానించిన జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్





**అక్షర విజేత గద్వాల టౌన్:**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియామకమైన నీలి.శ్రీనివాసులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి.శ్రీనివాసులు ను శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాంరెడ్డి నాయకులు ఆంజనేయులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ఘనంగా ముగిసిన 9వ వార్షికోత్సవాలు

**అక్షర విజేత , నిజామాబాద్ ప్రతినిధి :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో సోమవారం సాయంత్రం వైద్య కళాశాల తొమ్మిదవ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి . ఈ కార్యక్రమానికి, ట్రిగరింజ్ 2020 బ్యాచ్ వారు నిర్వహించారు. జోష్ణ కల్చరల్ డే పేరు పెట్టి, ఘనంగా తొమ్మిదో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. వైద్య విద్యార్థులు, తమ ఆట పాట లతో అలరించారు. వివిధ క్రీడా పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఎంతో ఉత్సాహ భారితంగా ఈ సాగిన ఈ కార్యక్రమంలో, వైద్య విద్యార్థుల్లో పాటు, వివిధ విభాగాలకు చెందిన హెచ్వోడీలు పాల్గొని కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ ప్రసాద్ కుమార్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జలగం తిరుపతిరావు, డాక్టర్ నాగమోహన్, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిషోర్, ఆర్గనైజింగ్ బ్యాచ్ ట్రిగరింజ్ 2020 ఈ చెందిన వైద్య విద్యార్థులు సంతోష్, భవాని, అభినవ్, ఇతర వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు కల్తికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**అక్షర విజేత ఆర్మూర్ :**
అతి పవిత్రమైన ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన భారత దేశంలో ఏ.పీ.లో గల అతి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం, పుణ్యక్షేత్రం కు చెందిన, అతి పవిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ స్వామి వారిలడ్డును కల్తీ చేసి ప్రపంచవ్యాప్తంగా భక్తులకు తినిపించి హిందూ ధర్మాన్ని అపవిత్రం చేసిన ఎ. పి. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తో పాటు, తిరుమల తిరుపతి దేవస్థానం ఈ.ఓ.ను, ఆలయ చైర్మన్ వైబి సుబ్బారెడ్డిని కఠినంగా శిక్షించాలని, జిల్లా పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అదేగాం యాదగౌడ్ డిమాండ్ చేశారు. ఐదేళ్ల పాలనలో ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, లక్షలాది కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడడమే కాకుండ, తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రమైన అతి పవిత్ర లడ్డూను పంది నెయ్యితో, పశువుల బొక్కల నెయ్యితో లడ్డు తయారు చేయించి, హిందూ ధర్మాన్ని అపవిత్రం చేయడమే కాకుండా, లక్షలాది రూపాయల కక్కుర్తికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ను, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరారు. ప్రపంచంలోనే అతి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సేవలను ఉచితంగా అందించాల్సి ఉండగా, అధిక ధరలు పెంచి, అన్య మతస్తులకు అధికారాన్ని అప్పగించి, అపవిత్ర పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి సంబంధిత అధికారులపై, చైర్మన్ లపై చర్యలు చేపట్టాలని జిల్లా టిడిపి అధ్యక్షులతో పాటు నాయకులు డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద అన్యమతస్తులను అక్కడి నుండి వెంటనే ఏ.పీ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకొని అన్యమతస్తులను వెంటనే తిరుమల తిరుపతి దేవస్థానం నుండి పార దోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబిక, సత్యనారాయణ, బొబ్బ నరసింహారావు, లవంగా రాజు, నాగేశ్వరరావు, సలీం, నదీమ్, అజ్గర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల చందాలతో కాలువల పుడికతీత

**అక్షర విజేత తల్లాడ:**
ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఎన్ఎస్పీ కాలవల్లో పూడికలు తీపించపోవడం వల్ల వర్షాలకు భారీ గండ్లు పడి చెత్తాచెదారంతో కాలువలు నిండి పొట్ట దశలో ఉన్నటువంటి పొలాలకు రైతాంగానికి నీళ్లు అందక గత్యంతరం లేక రైతులే చందాలు రూపంలో వేసుకొని జెసిపి సాయంతో కాలువలు పోడికలు తీపించుకుని పరిస్థితి రైతులకు ఏర్పడింది. వచ్చే కొద్దిపాటి నీరుతో పొలాలకు నీరు సరిపోక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి గురించి ఎన్ఎస్పి అధికారులకు మొరపెట్టుకున్న ప్రభుత్వం నుంచి మాకు ఎటువంటి పనులు ఇవ్వలేదని ఎన్ఎస్పి అధికారులు చేతులెత్తేశారు.చేసేది లేక రైతులే తీయించుకొని వచ్చేటటువంటి కొద్దిపాటి నీటితో సిరిపురం మేజర్ రైతులు నైట్ కూడా కాలువలపై నిద్ర మానుకొని పడుకొని పొలాలకు నీళ్లు పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సిరిపురం మేజర్ కాలవను కూడికల్లో తీపించవలసిందిగా రైతాంగం కోరుచున్నారు. రైతుల సమస్యలు తెలుసుకున్న బిజెపి నాయకులు రాయల్ రమేష్ దగ్గరుండి



కాలవపోడికలు తీపించినారు.

# ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్

**అక్షర విజేత ధరూర్:**
జోగులాంబ గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని ప్రజలు భయందోలనకు గురవుతున్నారు ధరూర్ మండల కేంద్రంలో జాతీయ ప్రధాన రహదారిలో రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు కంచే లేక ప్రమాదకరంగా ఉంది ఫీజు బాక్స్ వైర్లు చేతికి అందేలా ఉండడంతో ఏ క్షణం ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు నిత్యం వందలాది వాహనాలు పాదాచారులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు ట్రాన్స్ఫార్మర్ కు కంచె లేకపోవడంతో వాహనాదారులు ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు మూగజీవాల విషయంలో మరింత జాగ్రత్త ఉండాల్సిన వస్తుంది ఇప్పటికైనా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు లేనిచో ఏదైనా ప్రమాదం జరిగితే మాత్రం విద్యుత్ అధికారుల బాధ్యత వహించాల్సి



వస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి







**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మరణించారు. కాగా తండ్రి మరణంతో విషాదంలో ఉన్న వారి కుటుంబాన్ని మంగళవారం మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మరో తుర్క్‌మెన్ గేట్‌గా హైడ్రాబాద్!



మిన్ను విరిగి మీద పడ్డట్టు హైడ్రా డైనోజార్లు అమాయక పేద ప్రజల ఇళ్లపై విరుచుకపడ్డాయి. సినిమాల్లో గ్రాఫిక్‌లను తలదన్నేలా పేద మధ్యతరగతి గుడిసెలు, పాకలు, ఇండ్లు కండ్ల ముందే నేలమట్టమయ్యాయి. బుచ్చమ్మ బుగులుతో ఉరి వేసుకుని భూమిలో కలిసిపోయింది. గుండె చెదిరి, గూడు చెదిరి వీధుల పాలైన కష్టజీవుల కన్నీటి సన్నివేశాలకు, ఎప్పుడు ఏ ఇంటి మీద పిడుగు పడుతుందో తెలియని భీతావహ వాతావరణానికి మూగ సాక్షిగా నిలిచింది మన మహా నగరం హైదరాబాద్. కాదు కాదు, 'హైడ్రా' బాద్. ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బాధితులు తెలంగాణ భవన్ బాట పట్టడం, వారి తరపున బీఆర్ఎస్ ఉద్యమాన్ని చేపట్టడం, సమాజం యావత్తు ఇది అన్యాయమని ఎలుగెత్తడంతో ప్రభుత్వం నాలుక కరుచుకున్నది. మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం విసిరిన హైడ్రా పాచిక పారింది. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేక ప్రజలు సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక సతమతమైన దుస్థితి నుంచి హైడ్రా పుణ్యమాని కొంత సేదతీర గలిగింది. అతివృష్టి, వరదలు, విష జ్వరాలు, పంట నష్టం, అకాల మరణాల వంటి ప్రధాన తక్షణ సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడంలో కొంతమేర సఫలమైంది. చెరువులు, నాలాల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు వంటి అం శాల్లో ప్రభుత్వాలు చర్యలు చేపడితే అందుకు ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ, ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయలోపం, యంత్రాంగం అలసత్వం, అవినీతి అధికారుల ధనాపేక్ష వల్ల ఏర్పడిన ఈ సమస్య సామాన్య ప్రజల పాలిట శాపంగా మారకూడదు. స్థలం రిజిస్ట్రేషన్, భవన నిర్మాణ అనుమతులు, ఇంటి నెంబర్లు, ఆస్తి పన్ను, కరెంటు, మంచినీటి సౌకర్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, చెత్త సేకరణ ఇవన్నీ ప్రభుత్వ విభాగాలే సమకూర్చి నిర్వహిస్తున్న క్రమంలో ఆ ఇండ్లల్లో నివాసం ఉంటున్న ప్రజలను రాత్రికిరాత్రి ఆక్రమణలంటూ వీధుల పాలు చేయ డం అభ్యంతరకరం, అమానుషం. నిర్వాసితులు, బాధితులు ప్రశ్నిస్తున్నది అదే. పైగా ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. తక్షణమే పరిష్కారమయ్యే సమస్య కాదు. ఒక దీర్ఘకాలిక ప్రణాళిక చేపట్టి, బాధితులకు తగినంత సమయం ఇచ్చి ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించి, విడతల వారీగా హైడ్రా కార్యక్రమం కొనసాగితే బాగుండేది. కానీ, అలా జరగలేదు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో సంపన్నులు రాజ భవనాలు, ఉద్యాన, విలాస మందిరాలను నిర్మించుకున్నారు. మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ భూములనే ప్లాట్లు చేసి, ఇండ్లు కట్టి అమాయకులైన పేద మధ్యతరగతి ప్రజలకు అంటగట్టారు. దీంతో ఆ ప్రజలు దారుణంగా మోసపోయారు. దీనికి ముగిం పు పలకాలనుకున్న ప్రభుత్వం ముందుగా తన ప్రతాపాన్ని పెద్ద తలకాయల మీద చూపెడితే సబబుగా ఉ ండేది. కూల్చివేతల వల్ల వారికి పెద్దగా నష్టం కూడా జరిగేది కాదు. పేద, మధ్య తరగతి ప్రజల పరిస్థితి అలా కాదు. వారికి అది జీవన్మరణ సమస్య. ప్రభు త్వం ఈ వాస్తవాన్ని విస్మరించి సామాన్య ప్రజల ఆవాసాలను వరుసగా సెలవు రోజుల్లో సైతం రాత్రిపగలు తేడా లేకుండా గంటల్లోనే కూల్చివేత ప్రక్రియ పూర్తిచేయడం ప్రజా ప్రభుత్వం అని చెప్పుకొంటున్నవారు చేయదగిన పనేనా? అని బాధితులు గోడు వెళ్లబోసుకున్నారు. శాపనార్థాలు పెట్టారు. మంత్రులు తమ ప్రజా దర్బారులనుహైడ్రా కూల్చివేత ప్రాంతా ల్లో ముందస్తుగా నిర్వహించారా? ప్రజల గోడు ఏమి టో కనీసం విన్నారా? వారిని ప్రజాభవన్‌కు రమ్మన్నారా? సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించారా? అని బాధితులు నిలదీస్తే అధికార పార్టీ నేతలు నీళ్లు నమిలారు. నిర్మాణాలు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లలో ఉన్నప్పటికీ ప్రభుత్వానికి సంబంధించిన అన్నిరకాల అనుమతులు సౌకర్యాల కేటాయింపులు ఉండి ఉంటే వాటిని అలా ఉంచి సావధానంగా నిర్ణయం తీసుకుంటే బాగుండేది. కూలిపోయిన ఇండ్లకు బ్యాంకు కిస్తీలు కట్టే దురవస్థ దాపురించేది కాదు. మిగిలిన పేదలందరికీ డబుల్ బెడ్‌రూంలు కేటాయించిన తర్వాత కూల్చివేత కొనసాగిస్తే ఇంత ప్రతిఘటన వచ్చేదే కాదు. ఇప్పుడు వారికి కేటాయిస్తున్న డబుల్ బెడ్‌రూములు కూడా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కట్టినవే. ఈ 10 నెలల్లో ప్రభుత్వం ఆ దిశగా డబుల్ బెడ్‌రూమ్‌లకు కనీసం ముగ్గు పోయలేదు. తట్టెడు మట్టి తీయలేదు. అలాంటప్పుడు ప్రభుత్వ చర్య వల్ల నిర్వాసితులయ్యే లక్షలాది మంది పేదల గోడు వినేదెవరు? వారందరికీ ఇండ్లు కేటాయించేదెప్పుడు?

అంగ బలంతో, అర్థ బలంతో ప్రభుత్వాన్ని దారికి తెచ్చుకునే స్థోమత గాని, న్యాయస్థానాలను ఆశ్రయించే తాహతు కానీ సామాన్య ప్రజలకు ఉండవు కదా. ప్రజల నిస్సహాయత, దీనావస్థతో పరాచికాలాడటం ప్రభుత్వానికి క్షేమం కాదు. ఇప్పటికే కూల్చివేతలతో నష్టపోయిన కుటుంబాలకు సమంజసమైన పరిహారం కాలయాపన చేయకుండా చెల్లించడం ప్రభుత్వం కనీస బాధ్యత. హైదరాబాద్‌కే కాదు, దేశ రాజధాని ఢిల్లీ సహా కలకత్తా, చెన్నై వంటి మహా నగరాలకు నదులు, నాలాల సమస్య ఉన్నది. ఇతరత్రా పెద్ద పెద్ద నగరాలు సర్వసాధారణంగా నదీ తీరాల్లోనే ఉన్నాయి. ఆక్రమణలు తొలగించమని ఆయా ప్రాంతాల న్యాయస్థానాలు ఆదేశించాయి. కానీ, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రభుత్వం లాగా లేడికి లేచిందే పరుగు అన్నట్టు వ్యవహరించలేదు. సావధానంగానే సమస్యను ఉభయతారకంగా పరిష్కరించుకుంటూ పోతున్నాయి. యూపీలో తప్ప ఏ ఇతర రాష్ట్రాల్లో బుల్డోజర్ భూతాలను ఆయా ప్రభుత్వాలు సామాన్య ప్రజల ఇండ్ల మీదికి తోలడం లేదు. నదులు, నాలాలు పొంగడానికి, నీళ్లు రోడ్ల మీదికి ఇండ్లలోకి రావడానికి, కేవలం పేదోళ్ల ఆక్రమణలు మాత్రమే కారణమని అభాండాలు వేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సరికాదు. అభ్యంతరకర నిర్మాణాలను కూల్చుకుంటూ పోతే సగం హైదరాబాద్ ఉండదు. హుస్సేన్‌సాగర్ చుట్టూ ఉన్న సోమాజిగూడ, బేగంపేట్, రాణిగంజ్ ప్రాంతాల స్వరూపమే మారిపోతుంది. ప్రభుత్వ భవనాల ఉనికి సైతం ప్రశ్నార్థకమవుతుంది. వీటితోపాటు నగరమంతా నరాల లాగా అల్లుకుపోయిన నాలాలను వ్యవస్థీకరించడానికి, నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి. అందుకు ప్రభుత్వం వేసిన ప్రణాళికలెన్ని? కేటాయించిన నిధులు ఎన్ని?

1908లో మూసీనది ఉప్పొంగి బేగంబజార్, చార్మినార్, గౌలిగూడ, చాదర్‌ఘాట్, అంబర్‌పేట్, మలక్‌పేట్ సహా సగం హైదరాబాద్ మునిగిపోయినప్పుడు నాటి నిజాం ప్రభువు ఆయా ప్రాంతాల ప్రజల ఇండ్లను కూల్చివేయలేదు. దీర్ఘదృష్టితో ఆలోచించి హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ నిర్మించాడు. మూసీనదికి ఇరువైపులా రక్షణ గోడలు కట్టించాడు. వందేండ్ల అవసరాలు తీర్చగలిగే డ్రైనేజీ, వంతెనలు నిర్మించాడు. పరిష్కారమంటే అది. సముద్ర మట్టానికి దిగువగా ఉన్న నెదర్లాండ్స్ సాంకేతిక నిర్మాణ పరిజ్ఞానంతో ముంపు సమస్యను అధిగమించింది. ఇటలీలోని వెనిస్, కేరళలోని అలెప్పీ పట్టణాలు నీళ్లలోనే నిర్మాణమయ్యాయి. ప్రభుత్వం తలచుకుంటే నిర్వాసితులకు న్యాయం చేస్తూనే మూసీ నదిని, చెరువులను, నాలాలను చక్కదిద్దడం అసాధ్యమేమీ కాదు. వాటిని రక్షించడం అంటే తత్సంబంధిత భూభాగాన్ని రక్షించడం ఒక్కటే అనుకుంటోందేమో ప్రభుత్వం. ప్రమాదకరమైన కాలుష్యం గురించి ఆలోచించడం లేదు. బహుళ అంతస్థుల భవనాలకు, బాహుబలి వ్యాపార కేంద్రాలకు అనుమతివ్వడానికి ముందే దీర్ఘకాలిక అవసరాలు తీర్చగలిగే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుచేస్తే ఈ దుస్థితి దాపురించదు కదా. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం నగర వైశాల్యంలో 30 శాతం రోడ్లు ఉండాలి. అందులో సగం కూడా లేవు. అందుకే ఏటా హైదరాబాద్‌లో వర్ష బీభత్సం. ప్రజల దైనందిన సమస్యలు పరిష్కరించకుండా, ఇచ్చిన హామీలు అమలుచేయకుండా వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి ప్రభుత్వం సరికొత్త ఇంద్రజాల ప్రదర్శనకు తెర లేపిందన్నది స్పష్టం. జనావాసాల తొలగింపు వల్ల నిర్వాసితులయ్యే కుటుంబాలెన్ని? వారి కోసం ఎన్ని ఇండ్లు కట్టాలి? ఎంత ఖర్చవుతుంది? నిధులెట్లా? ఎప్పటిలోగా ఇండ్లు పూర్తవుతాయి వంటి అంశాలు సాకారమైన తర్వాతే, బాధితులకు నచ్చచెప్పి ఒప్పించిన తర్వాతే కూల్చివేత ప్రక్రియ ప్రారంభించి ఉంటే ప్రజామోదం లభించేది. బ్యాంకు రుణాలు సహా అన్నిరకాల అనుమతులున్న ఇండ్లను ముట్టుకోకుండా ప్రత్యామ్నాయం ఆలోచిస్తే బాగుండేది. పరిపాలనలో ప్రాధాన్యాలు చాలా ఉంటాయి. అవి ఎంత గొప్పవైనా సామాన్య ప్రజల కనీస అవసరాల తర్వాతే. ప్రభుత్వం ప్రతిష్ఠకు పోకుండా ఇది ఇంతటితో ఆపి పరిష్కారం కోసం సవ్య దిశగా అడుగు వేస్తే మంచిది. న్యాయస్థానాల తలంట్లు సరిపోలేదా. ఇప్పటికైనా అన్ని రాజకీయపక్షాలతో సాంకేతిక నిపుణులతో, మేధావులతో ఒక సమావేశం ఏర్పాటుచేసి ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. సర్వజనామోదానికి అదొక్కటే మార్గం. లేదంటే ప్రజాగ్రహం చవిచూడక తప్పదు. 1976లో ఎమర్జెన్సీ రోజుల్లో నాటి ప్రధాని గాంధీ, తనయుడు సంజయ్ గాంధీ ప్రేరేపణతో ఢిల్లీలోని తుర్కుమెన్ గేట్ ప్రాంతంలో మొగలుల కాలం నుం చి ఉంటున్న ప్రజల నివాసాలను బుల్డోజర్లు నేలమ ట్టం చేశాయి. ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టమూ జరిగింది. ఆ సంఘటన ప్రభావం 1977 లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా ఇందిరాగాంధీ, సంజయ్‌గాంధీ సహా కాంగ్రెస్ ఘోర పరాజయానికి ఒక కారణమైం ది. ఇప్పుడు హైదరాబాద్‌ను మరో తుర్క్‌మెన్ గేట్ చేయాలనుకుంటుందా ఈ ప్రభుత్వం?

**డాక్టర్ అయాచితం శ్రీధర్**
**98498 93238**